# ప్రజాశక్తి

శనివారం 5 ఏప్రిల్ 2025 — 8 పేజీలు




గుంటూరు



పల్నాడు

# మార్కెట్ మాయాజాలం

## రైతులకు దిగ్గోత - వినియోగదారుకి భారీగా పెంపు - పంటలకు ధరల్లేక అపరాల రైతుల గగ్గోలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో అపరాల ధరలు గణనీయంగా పడిపోయి రైతులు అల్లాడుతున్నారు. పంట చేతికొచ్చే సమయానికి ధరలు తగ్గడం, ఆ తరువాత రెట్టింపు కావడంతో భారీగా పెట్టుబడులు పెట్టి అపరాలు సాగు చేసిన రైతులకు నష్టాలెదురవుతున్నాయి. ధరలను స్థిరీకరించేందుకు ప్రభుత్వం నుంచి, మార్క్‌ఫెడ్ నుంచి కొనుగోలు కూడా నామమాత్రమే. గత మూడు నెలల కాలంలో శనగ, కంది, మినుము, పెసర పంటలకు క్వింటాళ్‌కు సగటున రూ.4 వేల వరకు ధర తగ్గింది. కేంద్ర ప్రభుత్వం 2026 మార్చి వరకు దిగుమతులకు అవకాశం కల్పించడం వల్ల పప్పు ధాన్యాల ధరలు బాగా తగ్గాయని వ్యాపారులు తెలిపారు. ఎగుమతి అవకాశం లేక, దిగుమతికి అవకాశం కల్పించడం వల్ల తాము నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు.



పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలంలో అమ్మకం కోసం ఆరబోసిన కందులు

ఈ ఏడాది అన్ని రకాల పప్పుదినుసుల ధరలు రైతుల వద్ద కొనుగోలులో తగ్గగా మిల్లర్ల నుంచి రిటైర్ల వద్దకు వెళ్లే సరికి మళ్లీ ధరలు బాగా పెరుగుతున్నాయి. జిల్లాలో శనగ ధరలు గతేడాది ఇదే సమయంలో క్వింటాళ్‌కు రూ.7 వేల వరకు ఉండగా ఈ ఏడాది ఈ ధర రూ.5 వేలు మించడం లేదు. గతేడాది మినుముల ధర క్వింటాళ్ రూ.9 వేల నుంచి రూ.10 వేల వరకు ఉండగా ఈ ఏడాది రూ.6,500 నుంచి రూ.7 వేల మధ్య కొనసాగుతోంది. రిటైల్‌లో శనగ పప్పు కిలో రూ.90 నుంచి రూ.100 వరకు విక్రయిస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో మినపు గుళ్ల కిలో రూ.120 నుంచి రూ.140 వరకు విక్రయిస్తున్నారు. చాయమినపప్పు కిలో రూ.150 పలుకుతోంది. పెసలు క్వింటాళ్ రూ.8 వేలు వరకు ఉంది. మార్కెట్‌లో కిలో రూ.120 వరకు విక్రయిస్తున్నారు. కందులు రైతుల నుంచి క్వింటాళ్ రూ.6500 నుంచి రూ.7 వేలు పలుకుతుండగా బహిరంగ మార్కెట్‌లో కంది పప్పు ధర రూ.130 నుంచి రూ.140 వరకు కొనసాగుతోంది. అయితే తాండూరు కందిపప్పు రూ.160 పలుకుతుంది. గతేడాది ఇదే రోజుల్లో కందులు క్వింటాళ్ రూ.10 నుంచి రూ.12 వేలు పలకగా ఈ ఏడాది ప్రస్తుతం రూ.6500 నుంచి రూ.7000 మాత్రమే పలుకుతోంది.

గరిష్టంగా అన్ని రకాల అపరాల ఉత్పత్తులకు క్వింటాలుకు రూ.3వేల వరకు తగ్గాయి. అయితే హోల్ సేల్ మార్కెట్‌లో కొంత ధరలు తగ్గినా రిటైల్ మార్కెట్‌లో ధరలు తగ్గడం లేదు. మార్కెట్‌లో ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులపై సంబంధిత శాఖలు జోక్యం చేసుకుని వినియోగదారుడికి వెసులుబాటు కల్పించేందుకు కృషి చేయడం లేదు. ఖరీఫ్‌లో సాగు చేసిన కంది, మినుము, పెసరతో పాటు రబీలోసాగు చేసి ఈ పంటలకు కూడా ధరలు ఏమాత్రమూ పెరగడం లేదు. ఎక్కువ మంది రైతులు ఖరీఫ్‌లో లేదా రబీలో అపరాల సాగు చేసి ఈఏడాది

▶ 2లో





## వక్ఫ్ చట్ట సవరణపై నిరసన

ప్రజాశక్తి-చిలకలూరిపేట, గుంటూరు జిల్లాప్రతినిధి





గుంటూరులో నిరసన ప్రదర్శన

పార్లమెంటులో వక్ఫ్ చట్టసవరణ బిల్లుకు ఆమోదం తెలపడంపై చిలకలూరిపేట, గుంటూరులో శుక్రవారం ఆందోళనలు చేపట్టారు. చిలకలూరిపేటలో కళామందిర్ సెంటర్‌లోని మక్కా మసీదు వద్ద ఆవాజ్, ముస్లిమ్ సంఘాల ఆధ్వర్యంలో మానవహారంగా ఏర్పడ్డారు. ఆవాజ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ ఫైరోజ్ మాట్లాడుతూ విలువైన వక్ఫ్ ఆస్తులను కాజేయాలనే దురుద్దేశంతోనే కేంద్ర ఈ చట్టం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.రాధాకృష్ణ మాట్లాడుతూ బిజెపి తెచ్చిన బిల్లుకు ఇతర పార్టీలు మద్దతు తెలిపి ముస్లిమ్ మైనార్టీలకు ద్రోహం చేశాయని విమర్శించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు జె.రాజశేఖర్, షేక్ బాజీ, దరియాహుస్సేన్, గౌస్, అల్లాబక్షు, నస్రుద్దీన్, నాజ్‌సిరాజ్,

▶ 2లో



తడిసిన పసుపు పంట వద్ద కుంచనపల్లి రైతు అమ్మిశెట్టి వెంకటేశ్వరరావు

## పంటలను ముంచిన వాన

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్, తాడేపల్లి

మండలంలోని కుంచనపల్లి, ప్రాతూరు, గుండిమెడ, చిర్రావూరు తదితర గ్రామాల్లో శుక్రవారం తెల్లవారుజామున వర్షానికి పైర్లన్నీ నీట మునిగాయి. పొలాల్లో వర్షపు నీరు చేరడంతో రైతులు, కౌలురైతులు ఆందోళన చెందుతున్నారు. ఆకుకూరల మడులలో వర్షపు నీరు చేరింది. వండి ఆరబోసిన పసుపు, మొక్కజొన్న కండెలు తడిశాయి. చేతికొచ్చిన పసుపు కళ్లాల్లోనే వండి ఆరబోసి ఉండడం, మొక్కజొన్న కండెలను విరిచి, కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకునేందుకు ఎదురుచూస్తున్న కౌలురైతులు తాజా వానతో తీవ్రంగా నష్టపోయారు.



మరోవైపు వర్షం కారణంగా తాడేపల్లి పట్టణంలోని సుందరయ్య నగర్ సిపిఎం కార్యాలయం సమీపంలో బజార్లు అన్ని చెరువులను తలపించాయి. పిడుగులతో పాటు ఉరుములు మెరుపులతో కూడిన వర్షం నేపథ్యంలో విద్యుత్ సరఫరా అంతరాయం కలిగి స్థానికులు ఇబ్బందులు పడ్డారు. బోటు యార్డు దగ్గర ఇళ్లలోకి నీరు వచ్చి చేరి. రాత్రంతా ముని కాళ్ల మీద నిలబడి జాగారం చేయాల్సి వచ్చిందని స్థానికులు వాపోయారు. పుష్కర్ కాలనీలో ఇళ్ల ముందు చిత్తడి చిత్తడిగా మారింది. సుందరయ్య నగర్‌లో ఇళ్ల ముందు నిలిచిన వాన నీటిని వెంటనే బయటకు పంపే ఏర్పాటు చేయాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ శేషయ్య అధికారులను కోరారు.

## పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి లోకేష్



5 లో





5 లో

సమస్యలను పరిష్కరించాలని సిఆర్‌డిఎ కార్యాలయం వద్ద

## రాజధాని పారిశుద్ధ్య కార్మికుల ధర్నా

## ఇద్దరు కౌలురైతులు ఆత్మహత్య

## ఆదుకోపోతే యార్డును ముట్టడిస్తాం

గుంటూరు మిర్చియార్డు వద్ద రైతుల నిరసన

వార్తలు మెయిన్ పేజీలో

## మహిళల రక్షణకు ప్రాధాన్యం

### సఖి నివాస్ వసతి గృహాన్ని ప్రారంభించిన మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి :** మహిళల రక్షణ, భద్రతకుకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని రాష్ట్ర గిరిజన సంక్షేమం, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. గుంటూరు నగరంపాలెంలోని మహిళా ప్రాంగణంలో రూ.2.27 కోట్లతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ (సఖి నివాస్)ను మంత్రి శుక్రవారం ప్రారంభించారు. వంద మంది మహిళలు ఇందులో బస చేసే విధంగా అన్ని హంగులతో నిర్మించారు. చదువుకుంటున్న, ఉద్యోగాలు చేస్తున్న, ఒంటరి మహిళలు ఇందులో వుండవచ్చన్నారు. ఏసీ రూములూ ఏర్పాటు చేశామని, వైఫై, టీవీ, ఇంటర్నెట్, మంచి భోజనం సదుపాయాలతో హాస్టల్ ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో 53 సఖీ నివాస్‌లు ఏర్పాటుకు నిర్ణయించగా ఇప్పటికే 23 అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. మహిళలపై సామాజిక మధ్యమాల్లో కించపరచే విధంగా పోస్టింగ్ చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో, నాసిరకం ఆహారం అందిస్తున్నట్లు ఫిర్యాదులొస్తే వెంట,నే విచారణ చేసి క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వంలో లాగా విరిగిపోయిన పాలు, కరిగిపోయిన గుడ్లు, నాసిరకం చిక్కీలు ఇప్పుడు లేవన్నారు. 940 అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల పోస్టు భర్తీ చేయనున్నామన్నారు. కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, మహిళా శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎ.సూర్యకుమారి, డైరెక్టర్ యం.వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పాల్గొన్నారు.





## డాక్టర్ ఓరుగంటికి సన్మానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఓరుగంటి వెంకట రమణను భాష్యం విద్యా సంస్థల అధినేత భాష్యం రామకృష్ణ శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఇటీవల ఉగాది పురస్కారం పొందిన డాక్టర్ రమణ సేవలను రామకృష్ణ కొనియాడారు. వైద్యవృత్తిలో నిత్యం బిజీగా ఉంటూనే పలు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం ముదావాహమని రామకృష్ణ అన్నారు. అలాగే చాంబర్ ఆఫ్ కామర్స్, ఈవివి కళావాహిని ఆధ్వర్యంలో కూడా డాక్టర్ రమణకు సన్మానం చేశారు. చాంబర్ అధ్యక్షులు ఏల్చూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హెూమియో వైద్య రంగంలో విప్లవాత్మకమైన వైద్య విధానాలను తన చికిత్స ద్వారా అందించిన ఘనత డాక్టర్ ఓరుగంటి వెంకటరమణ కే దక్కుతుందన్నారు. సెంట్రల్ ఎక్సైజ్ విశ్రాంత సూపరింటెండెంట్ గుమ్మడి సీతారామయ్య చౌదరి , కళావాహిని ఉపాధ్యక్షుడు దేవరశెట్టి సుబ్బారావు (బుల్లెట్) ఇ.వి.వి.యువ కళావాహిని అధ్యక్షుడు వెచ్చా కష్ణ మూర్తి పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్ట సవరణపై నిరసన

(మొదటి పేజీ తరువాయి)

స్వప్నకుమార్, రాజు, నర్సిరెడ్డి, పాల్గొన్నారు. గుంటూరులో ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన చేశారు. స్థానిక బిఆర్ స్టేడియం నుంచి లాలాపేట మహాత్మాగాంధీ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. టిడిపి, జనసేన కూటమి కలిసి బిల్లుకు మద్దతు పలకడం దారుణమని మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్‌వలి విమర్శించారు. వైసిపి నగర అధ్యక్షులు షేక్ నూరి ఫాతిమా మాట్లాడుతూ ఎన్నికల ముందు ముస్లిమ్ మైనార్టీల హక్కులకు భంగం కలిగితే రాజీనామాకు సైతం వెనకాడమని చెప్పిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అందుకు భిన్నంగా బిల్లుకు మద్దతిచ్చారని అన్నారు. మోడీకి భయపడి చంద్రబాబు, పవన్ కల్యాణ్ తమ ఎంపిల ద్వారా బిల్లుకు పార్లమెంటులో ఆమోదం తెలిపారన్నారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నశీర్ అహ్మద్ ముస్లిం మైనార్టీల మనోభావాలను పట్టించుకోవాలన్నారు.

## మార్కెట్ మాయాజాలం

(మొదటి పేజీ తరువాయి)

నష్టపోయారు. గతేడాది ఆగస్టు 31న వచ్చిన తుపాను తాకిడికి అపరాల సాగుకు తీవ్ర నష్టం వాటిల్లింది. దిగుబడులు తగ్గాయి. సాగు విస్తీర్ణం తగ్గింది. అయినా రైతుల వద్ద కొనుగోలు చేసే ఉత్పత్తుల ధరలు మాత్రం పెరగడం లేదు. ధరల నియంత్రణ కమిటీ ఆధ్యర్యంలో జరిగే సమీక్షలు మొక్కుబడి పనిచేస్తున్నారు. మార్కెట్‌లో డిమాండ్‌కు తగ్గట్టుగా సాగును ప్రోత్సహించడం, ధరల పెరుగుదలకు ఎగుమతి అవకాశం పెంచాలనే అంశంపై పాలకులు దృష్టి సారించడం లేదు.

## రైల్వే డిఆర్ఎంకు వీడ్కోలు సన్మానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఇటీవల బదిలీ అయిన దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డిఆర్ఎం ఎం.రామకృష్ణకు స్థానిక రైలు మహల్‌లో శుక్రవారం ఘన సన్మానం జరిగింది. నైరుతి రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ సేఫ్టీ ఆఫీసర్‌గా బదిలీ అయిన ఎం.రామకష్ణకు సిబ్బంది రైల్వే ఉద్యోగ సంఘాలు వీడ్కోలు పలికాయి. ఎడిఆర్ఎం కె.సైమన్, రైల్వే అధికారులు షాజ్‌బాజ్ హనూర్, రత్నాకర్, రవి కిరణ్ తదితరులు మాట్లాడుతూ గుంటూరు డిఆర్ఎంగా రామకృష్ణ సేవలను కొనియాడారు. రామకృష్ణ మాట్లాడుతూ తన హయంలో రైల్వే రిఫరల్ ఆస్పత్రుల సంఖ్య 16కి పెరిగిందన్నారు. డివిజన్‌లో పలు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. వివిధ సంఘాల నాయకులు రామకృష్ణను సత్కరించారు.

# వికలాంగుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

వికలాంగులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విలాంగుల సంఘాల నాయకులు కోరారు. శుక్రువారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా స్థాయి వికలాంగుల(దివ్యాంగుల) కమిటీ మొదటి సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ పాల్గొన్నారు. సమావేశంలో వికలాంగుల హక్కుల చట్టం 2016, వికలాంగుల సర్టిఫికెట్లు, యుడిఐడి కార్డుల జారీ, పేదరిక నిర్మూలన, వివిధ అభివద్ధి పథకాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలలో 5శాతం రిజర్వేషన్ అమలు, ప్రభుత్వ షాపింగ్ కాంప్లెక్స్‌లు, మున్సిపల్ కాంప్లెక్స్‌లో దుకాణాలు, స్టాళ్ల కేటాయింపు, వికలాంగులకు అవరోధ రహిత వాతావరణాన్ని అందించడం, వికలాంగుల గుర్తింపు, ఆన్‌లైన్ మోడ్ ద్వారా సహాయాలు, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి పథకాలపై చర్చించారు. సథరన్ సర్టిఫికెట్లు జిజిహెచ్‌లో రీ-వెరిఫికేషన్ జరుగుతుందని స్లాట్ బుక్కింగ్ చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇచ్చే యూడిఐడి కార్డులకు ఇబ్బందులు ఎదరవుతున్నాయని, సథరన్ సర్టిఫికేట్లు, యూడిఐడిలు వేర్వేరుగా ఇస్తున్నారని, రెండూ ఒకేదానిలో ఇస్తే బాగుంటుందన్నారు. 100 శాతం వినికిడి లోపం ఉన్న వారికి బస్‌పాస్‌లు ఇవ్వాలని కోరారు. వికలాంగుల ఉద్యోగాలలలో 5 శాతం రిజర్వేషన్ అమలు చేస్తే వికలాంగుల కుటుంబాలు బాగుంటాయన్నారు. మున్సిపల్ కాంప్లెక్స్‌లో షాపులు కేటాయించాలని, ట్రై సైకిల్స్ మంజూరు చేయాలని, ప్రభుత్వ కార్యాలయాలు మొదటి ఆంతస్తులో ఉన్నందున లిఫ్ట్, ర్యాంప్, వీల్ చైర్స్ వంటివి ఏర్పాటు చేయాలని కోరారు. గుంటూరు గాంధీ పార్క్‌లో వికలాంగులు లోనికి వెళ్ళేందుకు ర్యాంపులు లేవని, వీల్‌చైర్స్ కూడా లేవని ఏర్పాటు చేయాలని జెసిని కోరారు. అవసరమైన వారికి వీల్ చైర్స్, స్మార్ట్ స్టిక్స్, ట్రై సైకిల్స్ అందజేయాలని కోరారు. ప్రతి వికలాంగునికి రేషన్ కార్డు ఇప్పించాలని, ఒంటరి మహిళలకు పెన్షన్ అందించాలని, ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించాలని కోరారు. లోన్ల మంజూరులో ఎదురవుతున్న సమస్యలను జేసీ దృష్టికి తెచ్చారు. సమావేశంలో వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి సువార్త, జెడ్పీ సిఇఒ జ్యోతి బసు, డిపిఒ బివిఎన్ సాయి కుమార్, డిఎంహెచ్ఓ డాక్టర్ కె.విజయలక్ష్మీ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జేసీ

## కొనసాగుతున్న స్వయం ఉపాధి పథకాల దరఖాస్తుల పరిశీలన



దరఖాస్తుల పరిశీలనకు వచ్చిన ప్రజలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తుల పరిశీలన శుక్రవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో నిర్వహించారు. 2548 మందికిగాను 1418 మంది హాజరయ్యారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు, ఉపాసెల్ పిఓ రామారావులు క్యాంప్‌ను పర్యవేక్షించారు. సోమవారం గుంటూరు ప్రత్తిపాడు నియోజకవర్గానికి సంబంధించి దరఖాస్తు చేసుకున్న వారి కోసం నగరాలులోని నవీన స్కూల్లో క్యాంప్ ఏర్పాటు చేశారు.

**టిడిపి నాయకుడి హల్‌చెల్..**

స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో జరిగిన దరఖాస్తుల పరిశీలన కార్యక్రమంలో టిడిపి నాయకులు హల్‌చల్ చేశారు. ఓ కార్పొరేట్ భర్త క్యాంప్ వద్దకు వచ్చి సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించారు. దీంతో సిబ్బంది కొద్దిసేపు విధులను బహిష్కరించారు. డివిజన్ల వారీగా ఏర్పాటు చేసిన క్యాంప్‌లో ఓ డివిజన్‌కు సంబంధించిన టేబుల్ వద్ద రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు టిడిపి నాయకుడు హడావుడి చేశారు. వరుసలో అన్ని దరఖాస్తులూ చూస్తున్నామని సిబ్బంది చెప్పారు. దీంతో ఆగ్రహించిన సదరు నాయకుడు సిబ్బందిపై దుర్భాషలాడారు. నీ సంగతి తేలుస్తా అంటూ బెదిరింపులకు దిగారు. దీంతో సదరు నాయకుడి తీరును నిరశిస్తూ క్యాంప్ విధుల్లో ఉన్న సిబ్బంది కొద్దిసేపు విధులు బహిష్కరించారు. దీంతో అధికారులు కల్పించుకొని సిబ్బందికి సర్దిచెప్పటంతో వివాదం సద్దుమణిగింది.



## సందేశాత్మక చిత్రాలను ప్రేక్షకులు ఆదరించాలి : దర్శకులు రత్నాకర్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రేక్షకులకు మెచ్చే సందేశాత్మక, సఅజనాత్మక చిత్రాలను తీయాలని, ప్రేక్షకులు ఆదరించాలని దర్శకుడు కనపర్తి రత్నాకర్ అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర యూనిట్ శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిదిగా పాల్గున్నారు. చిత్ర యూనిట్ సభ్యులు చిత్రానికి సంబంధించిన విశేషాలను వివరించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ మహెూనుబావుల చరిత్రను భావి తరాలకు చాటిచెప్పాల్సిన ఆవశ్యకత సినిమా మాధ్యమంపై ఎంతో ఉందన్నారు. మహిళల విద్య, వితంతుల పునర్వివాహాలు, సమసమాజ స్థాపన కోసం జ్యోతిరావు పూలే పాటుపడ్డారన్నారు. అలాంటి మహనీయుల చరిత్రను వెండి తెరపై దఅశ్యకావ్యంగా మలచిన దర్శక, నిర్మాతలకు, చిత్ర యూనిట్ కు అభినందనలు తెలిపారు. యోహాను మాట్లాడుతూ తెనాలి పరిసర ప్రాంతాల్లో షఉటింగ్ నిర్వహించామని అన్నారు. 20 మంది తెనాలి కళాకారులు నటించినట్లు తెలిపారు. ఏప్రిల్ 10 నుంచి పెమ్మసాని సినిమా థియేటర్లో ఉదయం ఒక్కపూట మార్నింగ్ షో ప్రదర్శిస్తారన్నారు. కార్యక్రమంలో చిత్ర నటులు అయినాల మల్లేశ్వరరావు, ఎమ్మెస్ చార్లి బెల్లంకొండ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను చెల్లింపులపై 5శాతం రాయితీ

ప్రజాశక్తి-గుంటూరు

జిఎంసి పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొత్తం ఆస్తి పన్నును ఏప్రిల్ 30వ తేదీలోపు చెల్లించే వారికి మొత్తం పన్నుపై 5 శాతం రాయితీ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున ఆస్తి, ఖాళీ స్థల పన్నుదారులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దేవాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి : సిఐ

ప్రజాశక్తి - మేడికొండూరు

మండల పరిధిలోని అన్ని గ్రామాల దేవాలయాల కమిటీ వారు తప్పనిసరిగా దేవాలయ ఆవరణలో, వెలుపల తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మేడికొండూరు సిఐ నాగూర్ మీరా సాహెబ్ అన్నారు.మండల పరిధిలోని మేడికొండూరు పోలీస్ స్టేషన్ నందు శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో ఉన్న హిందూ దేవాలయాల పూజారులు కమిటీ వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నాగుల్ మీరా సాహెబ్ మాట్లాడుతూ మండల పరిధిలో దొంగతనాలు అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని,అందులో భాగంగా మండల పరిధిలోని గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో పూజారులు కమిటీ వారు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్లు, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల్లో చైర్‌పర్సన్ పర్యటన

ప్రజాశక్తి - తెనాలి : మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక శుక్రవారం పట్టణంలో పర్యటించారు. 27వ వార్డు కౌన్సిలర్ బోయపాటి అరుణతో కలిసి శానిటేషన్ పనులను పరిశీలించారు. స్థానిక చెంచుపేట రావి టవర్స్ నుంచి జెఎంజె కళాశాల వరకు కాలువల పూడికతీత పనులను పర్యవేక్షించారు. వ్యాపారులు కాలువలలో వేస్తున్న వ్యర్థాలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె హెలెన్ నిర్మల, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కె.సాంబశివరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్ సచివాలయం శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.



## మానవత్వం పరిమళించిన వేళ

ప్రజాశక్తి- తాడేపల్లి

అంతా నేను.... నా...... అనే వైపు పయనిస్తున్న నేడు.., మానవత్వం ఇంకా బతికే ఉందని నిరూపించారు తాడేపల్లి తాసిల్దార్ డి సీతారామయ్య. వివరాలు కెళ్తే గురువారం రాత్రి సుమారు 75 ఏళ్ళు ఉన్న నువ్వు పెద్ద అయినా దారి తప్పి ఉండవల్లి లోని రెడ్ల రామాలయం సమీపంలో ఇళ్ళ ముందు అరుగు మీద పడిపోయాడు. స్థానికులు చలించి మంచినీరు, భోజనం, దుప్పటి, దిండు అందించి తమ దాతఅత్వం చాటుకున్నారు. శుక్రవారం అర్థరాత్రి కురిసిన వర్షానికి వర్షంలో తడిసిపోయిన వఅద్ధుడు చలికి వణుకుతూ అరుగు మీద నుంచి కింద పడిపోయి మూలుగుతూ సాయం కోసం ఎదురు చూశాడు. విషయం తెలిసిన తాడేపల్లి తాసిల్దార్ డి సీతారామయ్య శుక్రవారం ఉదయం ఆ ప్రాంతానికి చేరుకుని పడి ఉన్న ముసలైన కూర్చోబెట్టి టిఫిన్ తెప్పించి పెట్టారు. కుటుంబ సభ్యులు వివరాలు అడిగితే కుమారులు పెద్ద సిద్ధయ్య, చిన్న సిద్ధయ్య అని చెబుతున్నాడు, కొడుకులే తనను వదిలేసారని బావూరమన్నాడు. అంతకుమించి వివరాలు చెప్పలేకపోతున్నాడు. తాసిల్దార్ వెంటనే తాడేపల్లిలోని ఆశ్రమం రోడ్ లో గల అఖిల భారతీయ బ్రాహ్మణ కరివేన నిత్య అన్నదాన సత్రం( వఅద్ధాశ్రమం) నిర్వాహకులతో మాట్లాడి తన సిబ్బందితో వఅద్ధుణ్ణి అక్కడ చేర్పించారు. కుటుంబ సభ్యుల వివరాలు కోసం ప్రయత్నిస్తున్నట్లు తహశీల్దార్ తెలిపగా పట్టణానికి చెందిన పలువురు అభినందనలు తెలిపారు.

## ఎవరికి డబ్బులివ్వొద్దు : డాక్టర్ రమణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రతి శుక్రవారం రోగులతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా సూపరింటెండెంట్ డాక్టర్ రమఱ పలువురితో నేరుగా ముచ్చటించారు. ఆస్పత్రి ప్రాంగణంలో ల్యాబ్ టెస్టులు కానీ మరేదైనా కానీ ఎవరి అయినా ఎటువంటి ప్రలోభాలు కానీ మోసపోవద్దు అని ఎటువంటి సమస్యలు అయినా సరే ఎవరికీ డబ్బు చెల్లించవద్దని ఒకవేళ ఎవరైనా డబ్బు అడిగితే రసీదు అడగమని ఇవ్వని పక్షంలో తనకు గానీ, ఆర్ఎంవోకి ఫిర్యాదు చేయాలన్నారు.

**గుండె వార్డులో ఏ1 పాత్రపై అధ్యయనం**

హదయ సంబంధ వ్యాధులను ముందుగా గుర్తించడంలో సిర్కాడియన్ ఆర్టిఫిషియల్ ఇంటిల్‌జెన్సు (ఎఐ) పాత్రను అధ్యయనం చేస్తున్నామని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ తెలిపారు. ఇందుకోసం జిజిహెచ్‌తో పాటు గుంటూరు మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు, సాంకేతిక నిపుణులతో చర్చిస్తున్నట్టు తెలిపారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా నంద్యాలకు చెందిన వైద్యులు సిద్ధార్థతో ఇప్పటికే ప్రాథమిక పరిశీలన చేశారు. ఈనెల 1 నుంచి మూడో తేదీ వరకు 863 మందిని పరిశీలించగా 16 మందికి గుండెకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు ఉన్నట్టు ఏఐ ద్వారా తెలుసుకున్నామని తెలిపారు.

## న్యూటన్స్ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల నూటన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం టెక్ మహీంద్రా హైదరాబాద్ బ్రాంచ్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్‌లో న్యూట్రన్స్ కళాశాల విద్యార్థులు 12 మంది ఐటిజాబ్‌కు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 3.5 లక్షలు వార్షిక వేతనమని వివరించారు.

**NOTICE**
**IN THE COURT OF THE XII ADDL.DIST.JUDGE:: GUNTUR**
**M.V.O.P.NO.178/2011**

Between:
Shaik Gijjur Mahabu Basha@
Shaik Mahaboob Basha ....Petitioner
And
Chinta Srinivasa Rao & Another .... Respondents

**To,**
**R-1:**Chinta. Srinivasa Rao S/o Sriramulu,House No. 15-14-147, 5th Lane, Employees Colony, RTC Colony, Guntur.

పై నెంబరుపై నెంబరు O.P.ని పిటీషనర్ యాక్సిడెంటుకి నష్టపరిహారము కోరుచూ దాఖలు చేయగా సదరు పిటీషన్ లో 1వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:06-05-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

( శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:06-05-2025

**యస్.కాలేషా,**
**పిటీషనర్ తరపు అడ్వకేట్, గుంటూరు.**

**IN THE COURT OF THE III ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISON), GUNTUR**
**O.S. NO. 740/2024**

Between :
Kommineni Sivaiah .... Plaintiff
and
Annapureddy Nagireddy .... Defendant

To,
Annapureddy Nagireddy, s/o Sambi Reddy, R/o K.R. Villas, 5th Floor, 1st Lane, Vidyanagar Extension, Guntur City.

ఈ నెంబరు దావాలో వాది తనకు రావలసిన ప్రోనోట్ బాకీని రాబట్టుకొనుటకు గాను సదరు ప్రతివాదిపై దావా దాఖలు చేయగా సదరు దావాలోని ప్రతివాదికి ఎన్నిసార్లు దావాసమన్లు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పేపరు పబ్లికేషన్ నిమిత్తం ది. 15-4-2025కి వాయిదా అయివున్నది. కావున సదరు ప్రతివాది వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై తనకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనియెడల పరోక్షమందు తీర్మానింతురు.

**ఇట్లు**
**కె.శ్యామ్‌సుందరరావు,**
**వాది తరఫు అడ్వకేట్.**
**గుంటూరు.**

**IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE : BAPATLA**
**H.M.O.P. 87/2024**

Between :
Kota Subash Chandra Bose .... Petitioner
Vs
Gudibandla @ Kota Soniya ... Respondent

To,
Gudibandla @ Kota Soniya, W/o Kota Subhash Chandra Bose, D/o Gudibandla Subhakar, Private Employee, R/o Door No. 7-20-218, 10th Lane, Sarada Colony, Near Water Tank, Guntur, Guntur district. Presently Residing at JCH Paradise, II Apartment, Plot No. 104, 1st Floor, MG Inner Ring Road, Near YSR Park, Near Reddypalem, Guntur.

పై నెంబరు పిటీషన్‌లోని పిటీషనర్ మీ పై విడాకులు కోరుతూ పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు తమరికి పేపరు ప్రకటన ద్వారా నోటీసు అందజేయమని ది. 21-4-2025 తేదీనకు వాయిదా వేసినారు. కావున పై తెలిపిన తేదీన మీరు గాని, మీ తరఫు న్యాయవాది గారు గానీ హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకొన వలసినదిగా తెలియజేయడమైనది. లేనిచో మీ పరోక్షమున శ్రీ కోర్టువారు విచారించి తీర్పు వెలువరించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

**వాయిదాతేది : 21-4-2025** **ఇట్లు**
**బిల్లా కమల్‌కుమార్,**
**అడ్వకేట్, బాపట్ల.**

## ఎకో క్లబ్ విద్యార్థులకు పర్యావరణ అవగాహనకు ఒకరోజు పర్యావరణ శిబిరం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ క్రాప్స్, పర్యావరణ విద్య కార్యక్రమం సౌజన్యంతో13ప్రభుత్వ పాఠశాలలు మూడు ప్రైవేట్ పాఠశాలలు 50 మంది విద్యార్థులకు ఒకరోజు నేచురల్ క్యాంపు నిర్వహించారు. నేచర్ కేంప్ భాగంగా ఎత్తిపోతల వాటర్ ఫాల్స్‌లో ఆర్గనైజింగ్ చేశారు. నేచర్‌కేంప్‌లో భాగంగా వృక్షాలు, జంతువుల ప్రాముఖ్యతని అవగాహన కల్పించారు. ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ప్రకృతిలో మానవుడు ఒక భాగం అని విద్యార్థులకు తెలియజేశారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరున్ని వివరించారు. విద్యార్థులకు స్వచ్ఛ క్విజ్ పోటీలు డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అల్లి సురేష్ విద్యార్థులచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ ప్రధానోపాధ్యాయులు షేక్ సకీనా ప్రకతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిదని నొక్కి వక్కణించారు. సైన్సు ఉపాధ్యాయులు అయిన కేసేవ్‌రావు మాస్టారు మెడిసిన్ విలువలు గల మొక్కలు ఉపయోగాలు, సైంటిఫిక్ నేమ్స్ గురించి పరిచయం చేయడం జరిగింది. ప్రసన్న లక్ష్మీ అటవీ ప్రాంతంలో సేకరించిన విత్తనాలతో విద్యార్థులచే సీడ్ బాల్స్ తయారు చేయడం నేర్పించారు. పల్నాడు జిల్లా ఎన్జీసి సమన్వయకర్త ఆర్టికల్ 21 ప్రకారము పశుపక్షాధులకి కూడా జీవించే హక్కు ఉంటుందని రోజు రోజుకి మనుషుల్లో భూత దయ తగ్గిపోతుందని అందుకే ప్రకృతితో కలిసి పోవాలని, వానలు పడాలంటే వనాలు పెంచాలని, దానికి మార్గం మొక్కలు నాటడం, సోషల్ ఫారెస్ట్రీ అభివృద్ధి చేయాలని డానికి పునాది విద్యార్థి దశ తెలిపారు.



నేచురల్ క్యాంపులో విద్యార్థులు, ఉపాధ్యాయులు

**IN THE COURT OF THE HON'BLE XXVII ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD**
**O.P.No. 654 OF 2024**

**Between:**
**Kondepu Kiran** ...Petitioner
**AND**
**B. Ramarao & Others** ...Respondents

To,
**R-2: I. Markandeyulu,**
S/o. Venkatachalam, Aged: Major, Occ: Policy Holder, R/o. H.No. 63-11-1363, Balani Nagar, 8th Lane, Old Guntur District, Andhra Pradesh-522001.

**NOTICE**

Please take notice that the above Petitioners have filed the above O.P. for compensation against you and R1 and R3. Several times notices was issued to you through court and R.P. but you have failed to receive the same. The case is posted on the day of **27-06-2025** for your appearance, on that day you have to appear either personally or through your counsel at 10.30 a.m. otherwise the matter will be decided in your absence.

**( BY THE ORDER OF THE COURT)**

Sd/- **L.R.PRAKASH,**
**C.D.ARUNA,**
**H. SHARON,** Advocates,
H.No. 10-308/A/2, Vasanthapuri Colony, Malkajgiri, Hyderabad.
Cell: 9866611022

**NOTICE**
**IN THE COURT OF THE PRL. DIST. JUDGE:: GUNTUR**
**A.S.No.333/2012**

Between:
Sk.Meerabi .... Appellant
And
Adlapuneni Koteswara Rao & Others ..... Respondents

**To,**
**R-4:** Shaik Akhil Khan, S/o. Zilana,R/o.Anna Narayana Street, Near Police Quarters, Sattenapalli, Guntur Dist,Present Palnadu Dist.

పై నెంబరు అప్పీలు దావాలో రెండవ రెస్పాండెంటు చనిపోయినందున, ఆమె వారసులను చేర్చుటకు మరియు వారస పిటీషను దాఖలు చేయుటలో జరిగిన ఆలస్యంను క్షమించుటకు మరియు అప్పీలు ఎబెట్‌మెంటును రద్దు చేయుటకు అప్పీలెంటు వరుసగా ఐ.ఎ. నెం.2819/2024, ఐ.ఎ.నెం.2820/2024 మరియు ఐ.ఎ. నెం.2821/2024 దాఖలు చేసి ఎన్నిసార్లు నోటీసులు 4వ రెస్పాండెంటుకు పంపించాను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఆర్-4కి నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది.17-04-2025కి వాయిదా వేసినారు. కావున వాయిదారోజు ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

**వాయిదా తేది:17-04-2025**

**చింతలపాటి వేంకట రామయ్య,**
**అప్పీలెంటు తరపు అడ్వకేట్,**
**2/10బ్రాడీపేట, గుంటూరు.**

## కుటుంబ కలహాల నేపథ్యంలో వృద్ధుడి హత్య

ప్రజాశక్తి - విజయపురిసౌత్

కుటుంబ కలహాల నేపథ్యంలో పండ్ల హరిచంద్ర (60) వృద్ధుడు యన కుటుంబ సభ్యులే హత్య చేసిన సంఘటన మాచర్ల మండలం కొత్తూరు గ్రామం వద్ద చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే గత నాలుగు నెలల క్రితం పండ్ల హరిచంద్ర తన అల్లుడు బెజవాడ రమేష్ గొడ్డలితో నరికాడు.తలకు తీవ్ర గాయం అవడంతో బెజవాడ రమేష్ అప్పటినుంచి కోమాలోకి వెళ్ళిపోయి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.అనంతరం హరి చంద్ర తెలంగాణా వెళ్ళిపోయి అక్కడే నివాసం ఉంటున్నాడు. కుమారుడు బెజవాడ రమేష్ 4 నెలలుగా కోమాలో ఉండటంతో ఆయన తల్లి కొటేశ్వరమ్మ తన కుటుంబ సభ్యులతో కలిసి హరిచంద్రను హత్య చేసేందుకు పథకం పన్నారు.ఈ నెల 2 న తెలంగాణా ప్రాంతంలోని హిల్ కాలనీ ప్రాంతంలో పండ్ల హరిచంద్ర ను కిడ్నాప్ చేసి హత్య చేశారు.అనంతరం డెడ్ బాడీని మాచర్ల మండలం కొత్తూరు సమీపంలోని చిన్ని శ్రీను అనే రైతు పొలాల్లో పడేసారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాస్టర్ మృతిపై క్రైస్తవ సంఘాల ర్యాలీ

ప్రజాశక్తి - వినుకొండ



ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవ సంఘాలు, నాయకులు

పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతికి సంతాపంగా వినుకొండ క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన శాంతి యుతర్యాలీ విజయవంతంగా కొనసాగింది. కారంపూడి రోడ్డులోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఉన్న ఆర్సియం జీ వాలయం నుండి ప్రారంభమైన శాంతి ర్యాలీ వెన్నెల సూపర్ మార్కెట్ ఆర్టీసీ బస్టాండు శివయ్య స్తూపం ఏరియాల మీదుగా సాగుతూ తహశీల్దార్ కార్యాలయం వరకు సాగింది. తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బందికి జేఏసీ నాయకులు వినతి పత్రం అందజేశారు.ర్యాలీలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృత్తికి సంతాపంగా బాణవతప్త హదయాలతో వినుకొండ నియోజకవర్గం లోనిశవల్య పురం, ఈపూరు, నూజెండ్ల, బొల్లాపల్లి, వినుకొండ పట్టణ గ్రామీణ ప్రాంతాలతో పాటు ప్రకాశం జిల్లాలోని కురిచేడు పుల్లలచెరువు ఎర్రగొండపాలెం త్రిపురాంతకం ప్రాంతాల నుండి క్రైస్తవ నాయకులు, సంఘ కాపర్లు క్రైస్తవ సంఘస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ జేఏసీ నాయ కులు మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధికి క్రైస్తవులు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని తెలిపారు.పాస్టర్ ప్రవీణ్ పగడాల కుటుంబానికి న్యాయం చేసి క్రైస్తవ నాయకులకు, సంఘాలకు రక్షణగా ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం చేయాలని కోరారు. శాంతి ర్యాలీకి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అధికారులకు క్రైస్తవ నాయకులకి సంఘస్తులకు సంఘ కాపరులకు క్రైస్తవ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

## రైలు కింద పడి ఒకరు మృతి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని జానపాడు రోడ్డు సమీపంలో గల రైల్వేట్రాక్‌పై శుక్రవారం రైలు క్రింద పడి వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణంలో చోటు చేసుకుంది.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం10.30 గంటల సమయంలో కారంపూడికి చెందిన ఏనుగుల రామయ్య (65)రేపల్లె-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి చనిపోయాడని స్థానికులు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలం వద్దకు వెళ్ళి పరిశీలించిన అధికారులు మృతుడి జేబులో ఉన్న ఆధార్ కార్డ్, కారంపూడి నుండి పిడుగురాళ్ళ బస్ టికెట్ అధారంగా వివరాలు సేకరించామని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టుం నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తామని తెలియజేశారు.



చోరీ జరిగిన ప్రదేశంలో నేలపై ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో రాగితీగ చోరి

ప్రజాశక్తి-ఈపూరు

యర్రబాలెం గ్రామానికి చెందిన రైతులు వ్యవసాయ బోరు మోటార్ల కోసం ఏర్పాటు చేసుకున్న విద్యుత్ ట్రాన్స ఫార్మర్‌లో రాగి తీగను చోరీ చేసిన ఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. రోజు మాదిరిగా పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లిన రైతులకు ట్రాన్స ఫార్మర్ కిందపడి వాటిలోని సామాను చిందరవందరగా పడి ఉండడంతో చోరీ జరిగినట్లు రైతులు గుర్తించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ ఐదుగురు రైతులు 60 కే.వి సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసుకుని మోటార్ల సాయంతో పంటలను సాగు చేసుకుంటున్నా మన్నారు. వరిపైరు పొట్ట దశలో ఉండగా ట్రాన్స ఫార్మర్ చోరీకి గురవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చోరీ ఘటనపై పోలీసులకు, విద్యుత్ శాఖ అధికారికి ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతులు తెలిపారు.




స్వాధీనం చేసుకొన్న సారాయి, నిందితునితో ఎక్సైజ్ పోలీసులు

## నాటుసారా పట్టివేత - ఒకరి అరెస్టు

ప్రజాశక్తి - మాచర్ల

రాబడిన సమాచారం మేరకు జరిపిన ప్రొహిబిషన, క్సైజ్ దాడులలలో భాగంగా 2.25 లీటర్ల పరిమాణం కలిగిన 27 ప్లాస్టిక్‌బాటిల్స్ (60.875 లీటర్ల) నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఒకరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు మాచర్ల ఎక్సైజ్ సిఐ వెంకటరమణ తెలిపారు. గుంటూరు ఎన్‌ఫోర్సుమెంట్ ఇన్స్‌పెక్టర్‌తో కలసి వెల్దుర్తి మండలం గుండ్లపాడులో వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద వున్న నాటుసారాను స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. నాటు సారాయి, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌కు సంబంధించిన సమాచారం ఉంటే మాకు తెలపాలని, తెలియపరిచిన వారి పేర్లు, వివరాలను గోప్యంగా ఉంచుతామని వెంకటరమణ తెలిపారు.



చలివేంద్రాన్ని ప్రారంభించిన సుభాష్ చంద్రబోస్

## చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - వినుకొండ

జల వితరణ ప్రారంభం పట్టణంలోని తారక రామానగర్ లోని రాయల్ పార్క్ అపార్ట్మెంట్ నందు నివసిస్తున్న లక్ష్మీ గణపతి స్వామి వారి పేరు మీదగా వినుకొండ పల్నాడు రోడ్డు కాలువ కట్ట వద్ద మంచినీటి చలివేంద్రాన్ని వినుకొండ మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు స్వచ్ఛందంగా వారి సొంత ఖర్చులతో మూడు నెలల పాటు చలివేంద్రంలో మినరల్ వాటర్ అందజేస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జల వితరణ కమిటీ ఏరువ. వెంకటనారాయణ, సభ్యులు పరుచూరి. దిలీప్‌కుమార్, దంపతులు జాస్తి. వెంకటరావు,( మిలటరీ) కొత్త. పవన్‌కుమార్, భాగవతం. పద్మజ, నేరెళ్ల. హనుమంతరావు, కొత్త శంకర్రావు, నేరెళ్ల లక్ష్మీ కోమలి, పరుచూరి సునంద రాణి పాల్గొన్నారు.



కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

## 'ఉపాధి' కూలీల సమస్య పరిష్కరించండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఎడవల్లి దళితులకు ముందు ప్రాధాన్యత ఇచ్చి జాతీయ గ్రామీణ ఉపాధి పనులను చూపించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి. శివనాగరాణి అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల సమస్యల పరిష్కారం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉపాధి హామీ బైక్ యాత్ర శుక్రవారం నాదెండ్ల మీదగా ఎడ్లపాడు, చిలకలూరిపేట మండలలో సాగింది. ఎడవల్లి దళితవాడలో వ్యవసాయ కూలీలు వీరితో మాట్లాడుతూ ఉపాధి పనులకు గ్రామంలో అందరితో సమానం కాకుండా చివర్లో పిలుస్తున్నారని తెలిపారన్నారు. వారితో శివ నాగరాణి మాట్లాడుతూ ఉపాధి పనుల్లో ఎస్సీ, ఎస్టీలకు ముందు ప్రాధాన్యత ఇవ్వాలనీ, ఎడవల్లి దళితులకు వెంటనే పనులను చూపించాలని అన్నారు. పనులను 200 రోజులకు పెంచి, వలసలను నివారించాలని వేతనాన్ని పెంచాలనీ, పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కారుచోల రోశయ్య, జి రవి బాబు, జిల్లా నాయకులు జే భరత్, ఏపూరి వెంకటేశ్వర్లు, వేల్పుల శ్యాంసన్, తంగిరాల వెంకటస్వామి, తంగిరాల మరియమ్మ, తాళ్లూరు వెంకటరావు, వేల్పుల కొండమ్మ పాల్గొన్నారు.



శిక్షణా తరగతులు ప్రారంభిస్తున్న ధనలక్ష్మి

## యుటిఎఫ్, జెవివి, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, జన విజ్ఞాన వేదిక, స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉచితి పాలిటెక్నిక్ శిక్షణ తరగతులు ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.ధనలక్ష్మీ, పట్టణ టిడిపి అధ్యక్షులు గొంట్ల శ్రీనివాసరావు హాజరైయ్యారు. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ మండల కార్యదర్శి యంవి సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పులువురు అతిథిలు మాట్లడుతూ మూడు సంవత్సరాలుగా విధ్యార్ధులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని పేద విద్యార్ధులకు అండగా ఉండేందుకు ఈ శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామని అన్నారు. విద్యార్ధులకు ఉచితంగా మెటిరియల్ కూడ అందిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 150మంది విద్యార్ధులకు అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 25వ తేది వరకు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి విజయసారధి, రాష్ట్ర ప్రచురణల కమిటి సభ్యులు రవి, చంద్రశేఖర్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఖాశింపీరా, సహా అధ్యక్షులు జివిడి నాయక్, జిల్లా కార్య దర్శి షేక్ జమాల్, మండల ప్రధాన కార్యదర్శి గోసు ప్రసాద్ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ప్రశాంత్ రాజ్, శివ శంకర్, సాయిబాబా పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు స్థల సేకరణకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల, మాచర్లలో కేంద్రీయ విద్యాలయాలు మంజూరైన నేపథ్యంలో అవసరమైన స్థలాన్ని త్వరితగతిన గుర్తిం చాలని కలెక్టర్ పి.అరుణ్ బాబు సంబంధిత అధికారులు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో రెవిన్యూ అధికారులు, కేంద్రీయ విద్యాలయ సంస్థ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాచర్లలో అనువైన ప్రదేశాన్ని గుర్తించి తక్షణమే తరగతులు నిర్వహించేలా ఏర్పాటు చేయాలని సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాచర్ల తహశీల్దార్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ మాచర్లలోని పిడబ్ల్యుడి కాలనీ, జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో గదులు కేటాయించడానికి అనువుగా ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పిడబ్ల్యుడి కాలనీలో అయిదు ఎకరాల స్థలాన్ని గుర్తించామన్నారు. కేంద్రీయ విద్యాలయ అధికారులతో క్షేత్ర స్థాయిలో స్థలాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రొంపిచర్ల లో మంజూరైన కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు గుర్తించిన స్థలాన్ని పున:పరిశీలన చేయాలని తహశీల్దార్ బి.నిర్మలకు సూచించారు. కార్యక్రమంలో నరసరావుపేట, గురజాల ఆర్డీఓలు కె.మధులత, మురళీ కృష్ణ ,కేంద్రీయ విద్యాలయాల డిప్యూటీ కమిషనర్ పాల్గొన్నారు.



సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

## మున్సిపల్ కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి తగదు



దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతున్న శివ కుమారి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పరిసరాలను శుభ్రం చేసి ప్రజారోగ్య పరిరక్షణకు పాటు పడుతున్న మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు అధికారుల నిర్లక్ష్యం తగదని శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి శివకుమారి అన్నారు. సమాన పనికి సమాన వేతనం పని చేసిన అన్ని దినాలకు వేతనాలు సక్రమంగా ఇవ్వాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన నిరసన దీక్షలు శుక్రవారం 16వ రోజు చేరాయి. ఈ సందర్భంగా శివ కుమారి మాట్లాడుతూ కార్మికుల పేర్లు ఆప్కాస్‌లో ఉన్నప్పటికీ సగం రోజులకే వేతనాలు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించిన కార్మికులను ఆకాశానికి ఎత్తిన ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు ప్రస్తుతం నిర్లక్ష్యం చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పనికి సరైన వేతనం ఇవ్వకుంటే కార్మికులు ఎలా బతకాలనీ, సమాన పనికి సమాన వేతనం రూ 21 వేలు ఇవ్వాలన్నారు. ఆరేళ్లుగా పని చేస్తున్న 40 మంది కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేయడంలో తాత్సారం తగదన్నారు. ఔట్సోర్సింగ్ కార్మికులతో పాటు వీరి పేర్లు ఏపి ఔట్సోర్సింగ్ కార్పొరేషన్లో నమోదైనా వివక్ష ఎందుకని ప్రశ్నించారు. పట్టణీకరణ పెరిగిన నేపథ్యంలో కార్మికుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా ఇంచార్జ్ మంత్రి జోక్యం చేసుకొని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిరసన దీక్షలో నరసింహారావు, జె.శ్రీను, వై.ఇంద్రయ్య, కె.మరియదాసు, కె.దేవదానం, సమాధానం, నాగరాణి, జె. వీరయ్య, జి.చందు, జి.చిట్టి బాబు, యు.రాజు, ఎ. లతా, వి.నాగమణి, పి. కోటేశ్వరరావు, జె. ప్రేమ్ కుమార్, షేక్ ఖాదర్ వలి, జి.రాంబాబు, సెల్వి, జగన్నాథం, సాల్మన్ పాల్గొన్నారు.

## ప్రముఖ చిత్రకారుడు వజ్రగిరి జెస్టిస్‌కు దక్కిన అరుదైన గౌరవం




యూనివర్సిటీ దర్బార్ హాల్లో కొలువు తీరిన చాకలి ఐలమ్మ చిత్రం



ఐలమ్మ చిత్రాన్ని గీసిన చిత్రకారుడు జెస్టిస్

ప్రజాశక్తి - వినుకొండ

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీ హైదరాబాద్‌లో జెస్టిస్ చిత్రించిన చాకలి ఐలమ్మ 6x4 అడుగుల వర్ణ చిత్రం, హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ బి.సంధ్య విప్లోవ్ రాసిన ఇరవై ఇంగ్లీష్ కవితలు జెస్టిస్ బ్రష్‌తో చిత్రించారు, ఎంతో గొప్పగా గీసిన ఈ చిత్రం శుక్రవారం వీరనారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీ దర్బార్ హాల్లో శాశ్వతంగా కొలువు తీరింది. ఈ చిత్ర ఆవిష్కరణా కార్యక్రమానికి ప్రముఖనటుడు, సినీ దర్శకులు బి.నరసింగరావు, ప్రముఖ సినీ రచయిత సుద్దాల అశోక్ తేజ, ప్రొఫెసర్ కంచ. ఐలయ్య, డాక్టర్ సంధ్య, విప్లోవ్, డాక్టర్ హరి, తెలంగాణ ప్రముఖుల సమక్షంలో ఆవిష్క రించారు. కార్యక్రమానికి హాజరైన చిత్రకారుడు వజ్రగిరి జెస్టిస్‌ను అభినందించారు, ఈ సందర్భంగా ఎన్నో అవార్డులకంటే ఈ చిత్రం ద్వారా పొందిన అభినందనలు, యూనివర్సిటీలో చిత్రానికి లభించిన గౌరవం ఆనందాన్ని ఇచ్చిందని జెస్టిస్ తెలి పారు. ఈ సందర్భంగా వినుకొండ ప్రముఖులు, తోటి కళాకారులు జెస్టిస్‌ను అభినందించారు, వినుకొండ ప్రతిభను తెలంగాణ రాష్ట్రంలోనూ నిలిపినందుకు ప్రత్యేకంగా ప్రశంసించారు.

## హైకోర్టు న్యాయవాదిపై దాడి చేసిన వారిని శిక్షించాలని నిరసన



న్యాయదేవత విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానంలో న్యాయవాది కోటిపల్లి అయ్యప్ప పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్, డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులు శుక్రవారం బహిష్కరించారు. తాలూకా కోర్టు ప్రాంగణంలో వున్న న్యాయదేవత. విగ్రహం వద్ద న్యాయవాదులు నినాదాలు చేశారు. ఈసందర్భంగా గంగూరి అజయ్ మాట్లాడుతూ న్యాయవాదిపై దాడి హేయమైన చర్య అన్నారు. న్యాయవాదులు దాడిని తీవ్రంగా ఖండించారు. న్యాయవాద పరిరక్షణ చట్టంను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు మహంకాళి కోటేశ్వరమ్మ, అంకాళ్ళ వెంకటేశ్వర్లు, కన్నెధార హనుమయ్య, కళ్ళం వీరభాస్కరరెడ్డి, దివ్వెల శ్రీనివాసరావు, బుర్రి సైదయ్య, రాజశేఖరుని గోపాల కృష్ణ మూర్తి, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, తవ్వా హరనాథ్, బాదినేడి శ్రీనివాస రావు, గంపా మదన్‌గోపాల్, బాదరబోయిన వెంకటేశ్వరరావు, ఉల్లం మధు, రాజవరపు నరసింహారావు, తెనాలి నవ జ్యోతి బాబు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

## చిన్నారి ఆరాధ్య కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రెండేళ్ల చిన్నారి ఆరాధ్య బర్డ్ ఫ్లూ తో మతి చెందటం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. భారతదేశంలో బర్డ్ ఫ్లూ తో మతి చెందిన తొలి కేసు 2021లో మహారాష్ట్రలో నమోదు కాగా 2వ కేసు నరసరావుపేటలో చిన్నారి మృతి బాధాకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కాకినాడ, ఏలూరు, ఎన్టీఆర్, కర్నూలు జిల్లాలను బర్డ్ ఫ్లూ ఇన్ఫెక్షన్ సెంటర్లుగా డిక్లేర్ చేయడం జరిగిందని, అయితే పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఒక బాలిక బర్డ్ ఫ్లూ తో చనిపోతే పల్నాడు జిల్లాను బర్డ్‌ఫ్లూ ఇన్ఫెక్షన్ సెంటర్‌గా ప్రకటించలేదని విమర్శించారు. ఆరోగ్యశ్రీ నిధులు రూ 3,500 కోట్లు బకాయిలు ఉన్న నేపథ్యంలో ప్రైవేట్ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు నడిచే పరిస్థితి లేదనీ, ఈ నెల 7 నుంచి ఆరోగ్యశ్రీ సేవలను బంద్ చేస్తామని నెట్ వర్క్ హాస్పిటల్‌లు ప్రకటించడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. కుటుంబానికి తక్షణమే ఎక్స్ గ్రేషియో ప్రకటించాలన్నారు.

## జూన్ నాటికి నూతన భవనంలో తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-ఈపూరు

విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే జూన్ నాటికి నూతన భవనంలో ఏపీ మోడల్ స్కూల్ తరగతులు ప్రారంభిస్తామని పల్నాడు జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వరద సుబ్బారావు అన్నారు. మండలంలోని వనికుంట గ్రామంలో భవన నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని, ఇప్పటికే పనులు పూర్తయిన మరుగుదొడ్లు, వంట గదులను రంగులు వేసి అందుబాటులోకి తెచ్చేలా అవసరమైన చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి హరినాద్‌కు సూచించారు. అనంతరం కేజీబీవీ, ఏపీ మోడల్ స్కూల్ పాఠశాలలను సందర్శించారు. వేసవి దృష్ట్యా విద్యార్థులు నీటిని వృధా చేయరాదని నీటిని పొదుపు గా వాడటం అలవాటు చేసుకోవాలన్నారు. చదువులో వెనక బడిన విద్యార్థినులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వచ్చే విద్యా సంవత్సరానికి పై తరగతులకు వెళ్లే విద్యార్థులలో నైపుణ్యం పెంచేలా తర్ఫీదు ఇవ్వాలని ఉపాధ్యాయులు సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని రామ తులసి, ప్రిన్సిపాల్ సునీల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లక్ష్మి, ఎస్ఎంసి చైర్మన్ బి ఆంజనేయులు పాల్గొన్నారు.

## తురకా కిషోర్‌పై పీడీ యాక్ట్ నమోదు

ప్రజాశక్తి-మాచర్ల



తురకా కిశోర్

మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ ఎంఎల్ఏ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి ప్రధాన అనుచరుడైన తురకా కిశోర్‌పై పట్టణ పోలీసులు పిడి యాక్ట్ నమోదు చేశారు. నెలూరు జైలులో గడిచిన 90 రోజులుగా కిశోర్‌రిమాండ్ ఖైదీగా ఉన్నారు. మాచర్ల టౌన్‌లో దేశం పార్టీ కార్యాలయంపై దాడి, ధ్వంసం, ప్రస్తుత ఎంఎల్ఏ జూల కంటి బ్రహ్మానందరెడ్డి ప్రచార సమయంలో, బుద్దా వెంకన్నపైన, ఎన్నికలపుడు జరిపిన దాడుల నేపథ్యంలో కిషోర్ అనేక కేసుల్లో నిందితుడు. ప్రస్తుతం నెల్లూరు జైలులో ఉన్న కిశోర్‌పై పిడి యాక్ట్ నమోదైన నేపథ్యంలో నిందితుడిని నెల్లూరు జైలు నుండి రాజమండ్రికి తరలిస్తున్నట్లు పట్టణ ప్రభాకరరావు తెలిపారు.

## సమస్యలను పరిష్కరించాలని సిఆర్‌డిఎ కార్యాలయం వద్ద

# రాజధాని పారిశుధ్య కార్మికుల ధర్నా

**- మండుటెండలో ర్యాలీ**

**ప్రజాశక్తి - తుళ్లూరు**

అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ రాజధాని ప్రాంత పారిశుధ్య కార్మికులు శుక్రవారం రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. సిఐటియు రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మండుటెండలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సిఆర్‌డిఎ ప్రాంతీయ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికుల ధర్నాను ద్దేశించి సిఐటియు గుంటూరు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు మాట్లాడుతూ పి -4 ద్వారా పేదరికం నిర్మూలన చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, ఎక్కడైతే పి4 ప్రారంభించారో అక్కడి నుండే పేదరికం నిర్మూలన ప్రారంభించాలన్నారు. రాజధాని ప్రాంతంలో పారిశుధ్య కార్మికులకు, అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టులో పనిచేసే కార్మికులకు తక్కువ వేతనాలు ఇస్తూ ఏ విధంగా పేదరికం నిర్మూలన చేస్తారని లక్ష్మణరావు ప్రశ్నించారు? తక్షణమే రాజధాని పారిశుధ్య కార్మికులకు పెండింగ్ ఉన్న రెండు నెలల జీతాన్ని చెల్లించాలని లక్ష్మణరావు డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల జీతాన్ని రూ.21 వేలకు పెంచాలని కోరారు. కార్మికులకు నిలిపివేసిన సామాజిక పెన్షన్ ను గత జనవరి నెల నుండి పునరుద్ధరిస్తామని స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ చెబుతుంటే అధికారులు మాత్రం ఏప్రిల్ నెల గడుస్తున్నా ఇప్పటివరకు కార్మికులకు ఎందుకు సామాజిక పెన్షన్ ఇవ్వడం లేదని నిలదీశారు. రాజధాని కార్మికులు కోరుతున్న న్యాయమైన డిమాండ్లకు సిఐటియు గుంటూరు జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రవి, ఎం.భాగ్యరాజులు మాట్లాడుతూ కార్మికుల పట్ల సిఆర్‌డిఎ అధికారులు




రాజధాని ప్రాంతం తుళ్లూరులో ర్యాలీ నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తుళ్లూరులో ప్రతి శుక్రవారం ప్రజా ఫిర్యాదుల వేదిక ద్వారా సమస్యలు పరిష్కరిస్తామని చెబుతున్న ఉన్నతాధికారులే గ్రీవెన్స్‌కి హాజరు కాకపోవడం ఏమిటని ప్రశ్నించారు? ప్రభుత్వం, సిఆర్‌డిఎ అధికారులు స్పందించి రాజధానిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలను, అసెంబ్లీ, సచివాలయం హైకోర్టులో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పారిశుధ్య కార్మికులకు పెండింగ్ ఉన్న రెండు నెలల జీతాన్ని వెంటనే చెల్లించకపోతే విజయవాడలో కార్మికుల కుటుంబాలతో భిక్షాటన చేపడతామని హెచ్చరించారు. ధర్నా అనంతరం సిఆర్‌డిఎ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు సిహెచ్.సుశీల, యేసు దయమ్మ, జిసబుజ్జి, ఎన్‌బ వీర్లంకమ్మ, ముత్యాలు, దుర్గ, మాలతి, రత్నకుమారి, గురవమ్మ, తులసి, అంజలి, వెంకటరమణ, జోజి, వెంకటేశ్వరరావు, అరుణ్ కుమార్, మల్లేశ్వరి, దేవి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు విజయవాడలో జరిగే విఆర్‌ఎల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**ప్రజాశక్తి - తుళ్లూరు**

విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో గ్రామ రెవెన్యూ సహాయకుల (విఆర్‌ఎ)ల రాష్ట్రసదస్సు జయప్రదం చేయాలని ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు, మండల గౌరవ అధ్యక్షులు ఎం.భాగ్యరాజు, అధ్యక్షులు ఆదామ్ షఫీలు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద రాష్ట్ర సదస్సు ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఆర్‌ఎలకు గత ఎనిమిది సంవత్సరాలుగా పాలన సాగించిన ప్రభుత్వాలు విఆర్‌ఎల జీతాలు పెంచకపోవడం బాధాకరమన్నారు. సదస్సులో రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గట్టు వెంకన్న, కె.ఉమామహేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగారావు, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, విఆర్‌ఎ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బందగే సాహెబ్ ప్రసంగిస్తారన్నారు. రాజధాని ప్రాంతంలోని విఆర్‌ఎ లందరూ సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రవి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.


**ప్రజాశక్తి - ఫిరంగిపురం**

గ్రామ రెవెన్యూ సహాయకుల (విఆర్‌ఎ)ల రాష్ట్రసదస్సు జయప్రదం చేయాలని ఫిరంగిపురం మండలం వీఆర్‌ఏల గౌరవాధ్యక్షులు షేక్ మస్తాన్ వలి మండల ప్రధాన కార్యదర్శి షేక్ కరిమున్నీసా కోరారు. శుక్రవారం ఏర్పాటు సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు జీతాల పెంపుదల లేక కేవలం 15,500 రూపాయలతో మాత్రమే వెట్టిచాకిరి చేస్తున్నారు. సదస్సులో రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు గట్టు వెంకన్న, కే ఉమామహేశ్వరరావు సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింహారావు, మరియు మాజీ ఎమ్మెల్సీ కేస్ లక్ష్మణరావు పాల్గొంటారని, మండలంలోని వీఆర్‌ఏలందరూ అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి లోకేష్

**ప్రజాశక్తి - మంగళగిరి రూరల్**

బహిరంగ మార్కెట్‌లో రూ.వెయ్యి కోట్ల విలువైన ఆస్తిపై పేద ప్రజలకు శాశ్వత హక్కు కల్పిస్తున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మన ఇల్లు-మన లోకేష్.. పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం మంగళగిరి డాన్ బాస్కో ఉన్నత పాఠశాల పక్కన ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సభలో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. 3వేల మందికి పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పలువురికి లోకేష్ స్వయంగా పంపిణీ చేశారు. యర్రబాలెం గ్రామానికి చెందిన 248 మంది పేద కుటుంబాలకు బట్టలు పెట్టి శాశ్వత ఇళ్ల పట్టాలు అందజేశారు. మొదట బక్కసం సంధ్య, పూర్ణచంద్రరావు దంపతులకు బట్టలు పెట్టి శాశ్వత ఇంటి పట్టా అందజేశారు. మధ్యాహ్నం నీరుకొండ గ్రామానికి చెందిన



ఇళ్లపట్టాలు అందజేస్తున్న మంత్రి నారా లోకేష్

99 కుటుంబాలు, మంగళగిరి రత్నాలచెరువుకు చెందిన 199 మంది కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందజేశారు. మొత్తం 546 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. జీవితంలో మనం తీసుకున్న కొన్ని నిర్ణయాలు మనల్నే మార్చివేస్తాయి. 2019 ఎన్నికల్లో నేనొక నిర్ణయం తీసుకున్నా. నాకు పరిచయం లేని నియోజకవర్గంలో పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నా. ఆ నియోజకవర్గం పేరే మంగళగిరి. ఆనాడు. రెండున్నర దశాబ్దాల కల అయిన శాశ్వత ఇంటి పట్టాలు అందించాలని ఆనాడు ప్రజలు నన్ను కోరారన్నారు. అహర్నిశలు మీ కోసం కష్టపడతాం. మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎంతో కాలంగా వేచి చూస్తున్నా తమకు ఇళ్ల పట్టాలు పొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోతినేని శ్రీనివాసరావు, తోట పార్థసారథి, జనసేన నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు, తమ్మిశెట్టి జానకీ దేవి, నందం అబద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## వడ్డమానులో యథేచ్ఛగా మట్టి తరలింపు

**ప్రజాశక్తి - తుళ్లూరు**

మండల పరిధిలోని వడ్డమానులో మట్టి అక్రమ తరలింపు యథేచ్ఛగా సాగుతోంది.ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రివేళల్లో పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లతో మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.'ట్రాక్టర్లను పట్టుకోకుండా ఏర్పాట్లు చేసుకున్నా మని, ఎవరికీ భయపడేది లేదంటూ' బాహాటంగా చెబుతూ మట్టిని అమ్ముకుంటూ కూడబెట్టుకుంటున్నారు. చెరువులు తవ్వాలన్నా,మట్టిని తరలించాలన్నా ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవాలి.మైనింగ్ అధికారులకు నాలా చెల్లించాలి. కానీ ఇవేమీ లేకుండానే ఇష్టారాజ్యంగా మట్టిని తవ్వి తరలించి జేబులు నింపుకుంటున్నారు.మట్టి అక్రమార్కులకు ఓ పోలీస్ అధికారి అండ ఉందని,ఆ కారణంగా నే మట్టి వ్యాపారం కొన్ని రోజులుగా మూడు పువ్వులు ఆరు కాయలు చందంగా నడుస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామంలోని



వడ్డమానులో రాత్రి వేళ అక్రమంగా మట్టి తరలిస్తున్న వైనం..

కొండ వెనుక పెదమద్దూరు మార్గంలో ఎడమ వైపు రోడ్డు గుండా అక్రమంగా మట్టిని తరలింపు నిరాటంకంగా సాగుతోంది.గ్రామ అవసరాలకు అంటూ మట్టిని అమ్ముకుంటున్నారు.రాజధాని నేపథ్యంలో ఇళ్ళు, భవనాల నిర్మాణం క్రమేపీ పుంజుకుంటోంది.ఇదే అదనుగా భావించిన కొంతమంది జెసిబి లతో మట్టిని అక్రమంగా

**చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం**

తవ్వి లేఔట్లు, ఇళ్ల పునాదులకు మట్టిని విక్రయిస్తున్నారు. ట్రాక్టరు మట్టిని రూ. 800 నుంచి 1000 వరకు అమ్ముకుంటున్నారు. గ్రామానికి చెందిన కొంతమంది మట్టి అక్రమ తరలింపు విషయం గురించి చెప్పినా మైనింగ్, రెవెన్యూ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. మట్టే కదా అని వదిలేయడంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుండగా అక్రమార్కులు ఏ మాత్రం జంకు లేకుండా మట్టిని తరలించి జేబులు నింపుకుంటున్నారు. అధికార పార్టీకి చెందిన కొంతమంది తమను ఎవరూ ఏమీ చేయరనే ధీమాతో అడ్డగోలుగా మట్టిని తరలిస్తున్నారని,అధికార యంత్రాంగం స్పందించి మట్టి అక్రమ తరలింపును నిలువరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



### పంచాయతీ కార్మికులకు కనీస వేతం చెల్లించాలి

**ప్రజాశక్తి - ఫిరంగిపురం**

పంచాయతీ కార్మికుల్ని మల్టీ పర్పస్ వర్కర్స్‌గా మార్పు చేస్తూ కనీస వేతనం 10000 రూపాయలకు తక్కువ కాకుండా చెల్లించాలని యూనియన్ జిల్లా కార్యదర్శి చింతల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండల పంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం ఫిరంగిపురం పంచాయతీ యూనియన్ ఆఫీసులో శుక్రవారం జరిగింది. ఈ సమావేశానుద్దేశించి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాసరావు మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 13వ తేదీన జీవో నెంబర్ 52 ను నాటి తెలుగుదేశం పార్టీ జారీ చేసిందని, కానీ నేటికీ గ్రీన్ అంబాసిడర్లకు 6 వేలకు మించి ఇవ్వట్లేదని, ఇచ్చే కొద్దిపాటి జీతం ఆరు నెలల నుంచి 8 నెలల వరకు బకాయిలు ఉన్నాయని, దీంతో కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా రాజకీయ వేధింపులు తప్పడం లేదన్నారు. ఈ సమస్యల పరిష్కారానికై ఏప్రిల్ 11వ తేదీన విజయవాడ నుంచి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆఫీస్ వరకు జరిగే రాష్ట్రవ్యాప్త పాదయాత్ర కార్యక్రమంలో ఫిరంగిపురం మండలంలో నీ పంచాయతీ కార్మికులందరూ పాల్గొన్నారు. జయప్రదం చేయాలని అన్నారు. సమావేశంలో మండల సిఐటియు కార్యదర్శి ఎస్.కె. మస్తాన్‌వలి మాట్లాడారు. అనంతరం ఫిరంగిపురం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి చరణ్ తేజ, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ రామారావు కమిటీ సభ్యులుగా సతీష్, జోజి బాబు, ఆర్.ఇబ్రహీం, పి.మేనకరావు, సిహెచ్. వెంకటేశ్వరమ్మ ఎన్నికయ్యారు. సమావేశానికి సిహెచ్. రామారావు అధ్యక్షత వహించగా పచ్చళ్ళ కరుణమ్మ, పి.మరియమ్మ, ఏ.అనసూయ, ఎన్. వెంకట్రావు పాల్గొన్నారు.



### అమరావతి ఆర్ట్ ఎగ్జిబిషన్‌లో ఎఎన్‌యు యువ కళాకారుల చిత్రాలు

**ప్రజాశక్తి - ఎఎన్‌యు**

రాజమహేంద్రవరంలో జరుగుతున్న రాష్ట్రవ్యాప్త అమరావతి ఆర్ట్ ఎగ్జిబిషన్‌లో ఎ ఎన్ యు "లలిత కళా విభాగ విద్యార్థులు" పాల్గొన్నారని ఎఎన్‌యు ఆర్ట్స్ కామర్స్ లా కళాశాల ప్రచార్యులు ఆచార్య ఎమ్.సురేష్‌కుమార్ శుక్రవారం తెలిపారు. విద్యార్థులలో కళాభిరుచిని పెంపొందిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న "అమరావతి ఆర్ట్ ఎగ్జిబిషన్" కు సమాయత్తం చేసిన అధ్యాపకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆచార్య ఎమ్.సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మన చిత్రకళా వైభవాన్ని చూపేలా ఏర్పాటుచేసిన అమరావతి ఆర్ట్‌ఎగ్జిబిషన్ లో తమ విద్యార్థులు పాల్గొనడం హర్షించదగిన విషయమన్నారు.

### నంబూరులో పెసర కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాశక్తి - పెదకాకాని**

మండలంలోని నంబూరులో పెసర కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి పి. సంధ్యారాణి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి పి.సంధ్యారాణి మాట్లాడుతూ రబి సీజన్లో మండలంలోని 6287 ఎకరాలలో రైతులు పెసర సాగు చేశారని, కనీస మద్దతు ధర క్వింటాలకు ప్రభుత్వం 8682 రూపాయలు సూచించగా మార్కెట్లో క్వింటాలకు 7000 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని ఇది గమనించిన ప్రభుత్వం రైతుల వద్ద నుండే కొనుగోలు చేయడానికి శ్రీకారం చుట్టింది అన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, జయరామిరెడ్డి ఉప్పలపాడు సర్పంచ్ కర్నాటి శ్రీనివాసరావు ఉప సర్పంచ్ భూషి బాబు మైలా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎల్‌డీవో గబ్రునాయక్

## అడిగిన వారందరికీ పని కల్పించాలి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

అడిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించాలని మండల ప్రత్యేక అధికారి గురజాల డిఎల్‌డీవో గబ్రునాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై సమీక్షించారు. పంచ ప్రాధాన్యాలుపై ఫీల్డ్ అసిస్టెంట్‌లకి అవగాహన కల్పించారు. ఎంపిడిఓ ఫణికుమార్ మాట్లా డుతూ ప్రతి గ్రామంలో పశువుల నీటి తొట్టెలు, రైతులపొలంలో సేద్యపుకుంటలు నిర్మించాలని, ఉపాధి కూలీలకు రూ.300లు వేతనం వచ్చే విధంగా కొలతలు ఇచ్చి పనులు చేయించాలని తెలియజేశారు. పని ప్రదేశాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎపిఓ నాగశ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో పనులు ప్రారంభించామని, అందరూ పనులు చేసుకోవచ్చని, గ్రామాల్లో టామ్‌టామ్ వేయించాలని ఫీల్డ్ అసిస్టెంట్‌లకి దిశ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో జేఈ గోపి టెక్నికల్ అసిస్టెంట్లు కిషోర్, వెంకయ్య అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.


రేషన్ తనిఖీ చేస్తున్న అధికారులు

## రేషన్ షాపులో తనిఖీలు

ప్రజాశక్తి-ఈపూరు

పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని రేషన్ షాపులలో శుక్రవారం తనిఖీలు చేపట్టినట్లు సీనియర్ అసిస్టెంట్ సైదా తెలిపారు.కొచ్చర్ల గ్రామం రేషన్ షాపు నెంబర్ 15, కొండ్రముట్ల షాపు నెంబర్ 18,ఈపూరు షాపు నెంబర్ 13,చిట్టాపురం షాపు నెంబర్ 7, గోపువారి పాలెం షాపు నెంబర్ 28, ముప్పాళ్ళ గ్రామంలోని 19,20,21 రేషన్ షాపులను తనిఖీలు చేయగా సరుకులు ఎటువంటి వ్యత్యాసం లేదని అన్ని సక్రమంగానే ఉన్నట్లు అధికారులు తెలిపారు. తనిఖీలలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ పద్మావతి , వీఆర్వోలు మరియదాసు, పిచ్చయ్య, అశోక్, శాంసన్ పాల్గొన్నారు.


డ్రైవర్లతో మాట్లాడుతున్న ట్రాఫిక్ సిఐ లోకనాథం

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాల నివారణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రోడ్డు ప్రమాదాలకు, ట్రాఫిక్ అంతరాయానికి ప్రధాన కారణం ట్రాఫిక్ నియమాలపై అవగాహన లేకపోవడమే కారణమని నరసరావుపేట ట్రాఫిక్ సిఐ సిహెచ్. లోకనాథం అన్నారు. జిల్లా ఎస్.పి కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నరసరావు పేట పట్టణం సత్తెనపల్లి రోడ్డు లోని కోట సెంటర్‌లో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐలు వేణు, ఆదినారాయణ తో కలిసి సిఐ లోకనాథం మాట్లాడారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటిస్తే ప్రమాదాలను తగ్గించ వచ్చని తెలిపారు. ఆటో డ్రైవర్లు వాహనాలలో ఫిట్‌నెస్ సర్టిఫి కెట్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆటోయూనియన్ సభ్యులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యపై స్పందించకుంటే సహించేదిలేదు

### ఎంఎల్‌ఎ జూలకంటి బ్రహ్మానందరెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల :మాచర్ల నియోజకవర్గ పరిధిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంఎల్‌ఎ జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. ఆయన తన కార్యాలయంలో రానున్న వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు ఎస్ డబ్ల్యూఓలతో సమీక్ష సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మంచి నీటి సమస్య రాకుండా అధికారులు సకాలంలో స్పందించాలని కోరారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మోటార్ల మరమ్మతులు, విద్యుత్ అంతరాయం లేకుండా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. మంచినీటి సమస్యపై తనతో నేరుగా


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జూలకంటి

మాట్లాడమని అధికారులకు సూచించారు. త్వరలో జలజీవన్ మిషన్ క్రింద రూరల్ ప్రాంతంలో త్రాగునీటి వసతి కొరకు రూ1200 కోట్లు నిధులు మంజూరైన అంశాన్ని అధికారులకు వివరించారు.

# రోజుకు రూ.300 కూలి అందేలా చూస్తాం : ఏపిఓ



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఓ, ఎంపీపీ

ప్రజాశక్తి - క్రోసూరు

ఉపాధి హామి పనులకు వచ్చే కూలీలకు వేసవిలో రోజుకు రూ.300వేతనం అందేలా చూస్తామని ఉపాధి హామి ఏపివో వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం క్రోసూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ పి.కోటయ్య అధ్యక్షత వహించారు. కోటయ్య మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలనీ, గ్రామాల్లో బోర్లు, రక్షిత మంచినీటి పథకాలు సక్రమంగా నిర్వహించేలా చూడాలని పలువురు ఎంపిటీసీ సభ్యులు కోరారు. గుడిపాడు ఉన్నతపాఠశాలలో గదులు కొరత, గాదెవారిపాలెంలో శ్లాబ్ లీకవుతోందని, నాగవరంలో డిజిటల్ తరగతి నిర్మాణం అగిపోయిందని ఆయా సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. డిజిటల్ క్లాస్ రూమ్స్, హైస్కూల్లో పెండింగ్ ఉందని సర్పంచ్ తెలియజేశారు. 2025 - 2026 వార్షిక ప్రణాళికను ఆమోదించారు. జడ్పీటీసీ సభ్యురాలు జమీలాగపూర్, ఎంపీడీవో శ్రీనివాసరావు, రెవిన్యూ అధికారి శ్రీనివాసరావు, కార్యదర్శులు, సర్పంచులు, ఎంపిటిసిలు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు. కన్నా రంగయ్య చారిటబుల్ ట్రస్ట్, సత్తెనపల్లి అపూర్వ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో సత్తెనపల్లి మండలం గుడిపూడి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరునెలలకు ఒకసారి రక్తపరీక్షలు చేయించుకోవాలని గ్రామస్తులకు సూచించారు. సరైన సదుపాయాలు లేకపోవడంతో ఉచితంగా రక్త పరీక్షలు, ఈసీజీ, ఎకో, గుండె, కిడ్నీ పరీక్షలు ఉచితగా నిర్వ హిస్తున్నామని చెప్పారు. వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్య క్రమంలో టిడిపి నాయకులు లగడపాటి గజానన, గద్దె అప్పారావు, కొన కంచి పుల్లారావు మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు పాల్గొన్నారు.


ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**కళ్యాణ మంటపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

సత్తెనపల్లి మండలం వెన్నాదేవి సమీపంలో న్యాయవాది బత్తుల ఆదినారాయణ నిర్మించిన నారాయణ పంక్షన్ హాల్‌ను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్తెనపల్లి మండలం ధూళిపాళ్లలో సీతారాముల నూతన శిలాబింబ, గణపతి ఆంజనేయస్వామి ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గ్రామస్తులుపాల్గొన్నారు.

# ఐగ్రో ఇంటర్నేషనల్ స్కూల్‌లో ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే

### నేడు ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఆకెళ్ల రాఘవేంద్రరావు ద్వారా అవగాహన సదస్సు


చిన్నారులతో పాఠశాల ఛైర్మన్ వెంకట్, సిబ్బంది

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యార్థులకు కేవలం చదువు విషయంలోనే కాకుండా ఒత్తిడి లేని విద్యా బోధనతో పాటు ఆట పాటలకు నెలవుగా తమ స్కూల్ విరాజిల్లుతోందని ఐగ్రో ఇంటర్నేషనల్ స్కూల్ ఛైర్మన్ పల్లబోతుల వెంకట్ అన్నారు. నరస రావుపేట పట్టణ సమీపంలోని చిలక లూరి పేట రోడ్డులో గల ఐగ్రో ఇంటర్నేషనల్ స్కూల్‌లో శుక్ర వారం ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ పల్లబోతుల వెంకట్ మాట్లాడుతూ చిన్నారులు ప్రీ ప్రైమరీ విద్య పట్ల ఉత్సాహం చూపుతున్నారన్నారు. స్కూల్‌లో ఇటువంటి కార్యక్రమాలు చేయడం విద్యార్థులకు ఎంతో ఉత్సాహాన్ని, విశ్వాసాన్ని పెంపొందిస్తాయన్నారు. విశ్వాసం పట్టుదల విజయానికి మెట్లుగా మారతాయన్నారు.

**నేడు అవగాహన సదస్సు...**

నేడు తమ స్కూల్ లో హైదరాబాద్ కు చెందిన ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఆకెళ్ళ రాఘవేంద్రరావు చే తల్లిదండ్రులకు, విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు వెంకట్ పేర్కొన్నారు. పిల్లలు సెల్ ఫోన్‌కు ఎడిట్ కాకుండా ఉండాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎలాంటి అంశాలు పాటించాలి, విద్యార్థుల మానసిక స్థితి ఎలా గమనించాలి, పిల్లలతో మెలిగే అనేక అంశాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు కార్యక్రమంలో విద్యా ర్థులు తల్లిదండ్రులతో పాటు ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనని అన్నారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి - మాచర్ల

మండల కేంద్రమైన దుర్గి యందలి ఎపి మోడల్ స్కూల్‌లో రానున్న విద్యా సంవత్సరంలో ప్రథమ సంవత్సరం ఇంటర్ చేరే విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి.బాలస్వామి తెలిపారు. 10వ తరగతి పాసైన వారు నేరుగా తమ దగ్గరలోని మీ సేవా కేంద్రాలు, మోడల్ స్కూల్ ఆన్‌లైన్ సైట్ ద్వారా తగిన రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. తమ దగ్గర ఎంపిసి, బైపిసి, సిఇసి, ఎంఇసి కోర్సులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అదనపు వివరాల కోసం 9440726818కి ఫోన్ చేయాలని సూచించారు.

## ఈపూరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా రాములు బాయి

ప్రజాశక్తి-ఈపూరు

ఈపూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా బొల్లాపల్లి మండలం రేమడిచర్లకు చెందిన జరపల రాములు బాయి నియమితులయ్యారు. ఈపూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ పరిధిలో ఈపూరు, శావల్యాపురం, బొల్లాపల్లి మండలాలు ఉన్నాయి. ఈపూరు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్టీ మహిళకు కేటాయించడంతో గిరిజన తండాలతో విస్తరించి ఉన్న బొల్లాపల్లి మండలానికి అవకాశం దక్కింది.


నివాళి అర్పిస్తున్న నాయకులు

## బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులు

ప్రజాశక్తి - క్రోసూరు

పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజక వర్గం క్రోసూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దనున్న డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు ంధ్రప్రదేశ్ ఎస్సీ,ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర హానర్బల్ చైర్మన్ గార్లపాటి దాసు, పల్నాడు జిల్లా అధ్యక్షులు చిలక భాస్కం రావు. మేదర రోశయ్య. కిన్నెర వెంకటేశ్వర్లు నివాళి అర్పించారు. అనం తరం దాసు మాట్లాడుతూ జగజీవన్‌రామ్ 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం గడిపినారు. భారతదేశానికి ఉప ప్రధాని మంత్రిగా జగజీవన్ రామ్ పని చేశారు. 50 సంవత్సరాలు పార్లమెంటేరియన్‌గా 33 సంవత్సరాలు కేంద్ర క్యాబినెట్ మంత్రిగా ప్రపంచరికార్డు సృష్టించారన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం పాకాలపాడు పిఎసిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశా రు. చలివేంద్రాన్ని. పర్సన్ ఇన్చార్జి ఎంవీ నరసయ్య శుక్ర వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ వేసవిలో ప్రయాణి కులు ఇబ్బంది పడకుండా పాకాల పాడు బస్టాండ్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి నట్లు చెప్పారు. కార్యక్రంలో పాకాలపాడు గ్రామ పెద్దలు కొణికి నేని సత్యనారాయణ రుపాకాలపాడు సంఘ సీఈవో అన్న దాసు సాయిబాబు సంఘ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# తెనాలిలో హోరెత్తించిన ఎడ్లపందాలు

**ప్రజాశక్తి-తెనాలిరూరల్**

ఒంగోలు జాతి గిత్తల పోషణకు కావ్వాల్సిన గ్రాసాన్ని ఉచితంగా సరఫరా చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కఅష్ణాజిల్లా దెందులూరు నియోజకవర్గం శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. స్థానిక సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి యార్డు ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఆలపాటి శివరామకఅష్ణయ్య మెమోరియల్ జాతీయ స్థాయి బండలాగుడు ఎడ్ల బల ప్రదర్శన పోటీల్లో ఆయన పాల్గున్నారు. తొలుత ఆలపాటి శివరమకఅష్ణయ్య విగ్రహానికి తన కుటుంబ సభ్యులతో ఆలపాటి రాజేంద్రప్రసాద్ పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఫ్లడ్ లైట్ల వెలుతురులో అట్టహాసంగా జరుగుతున్న పోటీలను వీక్షించడానికి రాష్ట్రం నలుమూలలనుంచి ఎడ్లపోటీల అభిమానులు, రైతులు వేలాదిగా పాల్గున్నారు. రాష్ట్రంలో నంద్యాల నుండి వచ్చిన ఒంగోలు జాతి గిత్తలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ఒంగోలు జాతి ఎడ్లు అంతరించిపోతున్న తరుణంలో ఆ జాతి జాడను



సీనియర్ విభాగంలో అందరి దృష్టిని ఆకర్షించిన నంద్యాల ఎడ్లజత

ఎడ్లప్రదర్శనలు ద్వారా రైతులకు చూపిస్తున్న ఆలపాటి అభినందనీయులన్నారు. ఒంగోలుజాతి ఎడ్ల సంరక్షణకు, వాటి పోషణకు అహర్నిశలు శ్రమిస్తున్న పశుపోషకులను అభినందించారు. కార్యక్రమంలో సబ్ జూనియర్స్ విభాగంలో గురువారం నిర్వహించిన పోటీల్లో బాపట్ల జిల్లా చుండూరు వేటపాలెం ప్రాంతానికి చెందిన శిరీష చౌదరి, శివకఅష్ణ చౌదరి ఎడ్ల జత నిర్ణీత సమయంలో 3582 అడుగులు లాగి మొదటి బహుమతి, రూ. 80 వేలు నగదు పారితోషకం అందుకుంది. తెలంగాణకు చెందిన

### చింతమనేని రాకతో నిండిపోయిన ప్రద్శన ప్రాంగణం

ఆర్ఆర్ బుల్స్ డి రోహన్ బాబు ఎడ్ల జత(3307.7 అడుగులు) రెండో బహుమతి, రూ 70 వేలు, గుంటూరు సోమిశెట్టి చింపిరయ్య వెంకాయమ్మ మెమోరియల్ సోమిశెట్టి ఆంజనేయులు ఎడ్ల జత(3033.1 అడుగులు) మూడో బహుమతి సాధించి రూ. 60 వేలు నగదు ప్రోత్సాహకం అందుకుంది. సీనియర్ విభాగంలో ఆఖరి రోజు నిర్వహించిన పోటీల్లో మొత్తం 11 ఎడ్ల జతలు పాల్గన్నాయి. కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, ముళ్ళపూడి నరేంద్రనాథ్, ఏపీఎస్ఆర్టిసి ఛైర్మెన్ కొనగళ్ల నారాయణరావు, బ్రెజిల్ దేశస్తుడు మార్టిన్ లూయిస్, గౌడ కార్పొరేషన్ ఛైర్మెన్ గురుమూర్తి, బిసి సెల్ ఉపాధ్యక్షులు ఈశ్వర్, విజయవాడ ఫ్లోర్ లీడర్ ఈశ్వర్, గుంటూరు కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కోవెలమూడి రవీంద్ర, రాష్ట్ర రైతు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రి కళా ప్రదర్శనలో ఆకట్టుకున్న కాటూరి శిల్పాలు



కాటూరి స్కల్ప్చర్స్ బ్రోచర్ విడుదల చేసిన మంత్రి కందుల దుర్గేష్

**ప్రజాశక్తి-తెనాలిరూరల్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాజమహేంద్రవరంలో భారీ స్థాయిలో ఏర్పాటు చేసిన "అమరావతి చిత్రకళా వీధి" కళా ప్రదర్శనలో కాటూరి ఆర్ట్ గ్యాలరీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గున్న రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రదర్శనను సందర్శించి శిల్పకారులు కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర, శ్రీ హర్షను సత్కరించారు. అనంతరం కాటూరి శిల్పులు రూపొందించిన "కాటూరి స్కల్ప్చర్స్" బ్రోచర్ ను మంత్రి ఆవిష్కరించారు. రాష్ట్ర సఅజనాత్మక, సంస్కఅతి సమితి ఛైర్‌పర్సన్ తేజస్విని పొడపాటి, భాషా సాంస్కఅతిక శాఖ డైరెక్టర్ మల్లికార్జున రావు పాల్గొన్నారు.



## ఆప్కాస్‌లోనే కొనసాగించాలి : సిఐటియు

**ప్రజాశక్తి- తాడేపల్లి :** ఆప్కాస్ విధానంలోనే మున్సిపల్ కార్మికులు కొనసా గాలని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు కోరారు. శుక్రవారం తాడేపల్లిలోని వివిధ మచ్చర్ పాయింట్ల వద్ద జరిగిన గ్రూప్ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రద్దుచేసి ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించే పని విరమించుకోవాలని సూచించారు. శనివారం తాడేపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనమా సతీష్, లక్ష్మి, సంతోషం, మేరీ, రాంబాబు, అనూష, బాలయ్య, షిమోన్, జి కొండయ్య, మరియమ్మ, వర, విమల, శాంత, రమ, ఎం కామాక్షి, మేరీ, రాంబాబు, శీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలను నిర్వహించాలి

**ప్రజాశక్తి - పెదకాకాని :** అన్ని గ్రామాల్లో గ్రామసభలను రాజ్యాంగం మరియు పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సక్రమంగా నిర్వహించాలని ప్రజా స్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఇల్లా చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాలు, నిధుల వినియోగం వంటి కీలక అంశాలపై ప్రజల అవగాహన పెంచే అవకాశాన్ని గ్రామసభలు కల్పిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉన్నం భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సమస్యలపై కాలయాపన చేస్తే ఉద్యమిస్తాం

### బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు

**ప్రజాశక్తి - గుంటూరు**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో బిసిలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు డిమాండ్ చేశారు. కూటమిలోని మూడు పార్టీలు బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు కృషి చేయాలన్నారు. శుక్రవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో సంఘం రాష్ట్ర విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ జనగణన చేసి, జనాభా ప్రాతిపదికన రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వ గెలుపు కోసం బిసి సంక్షేమ సంఘం కీలకపాత్ర పోషించిందని, కానీ బిసిల



మాట్లాడుతున్న కేసన శంకరరావు

హక్కుల విషయంలో కాలయాపన జరుగుతుందన్నారు. అనంతరం కూటమి గెలుపునకు కృషి చేసినందుకుగాను కేసన శంకరరావుకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి సిఫార్సు చేయాలని సమావేశం తీర్మానించింది. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకారావు, కోశాధికారి కన్నా మాస్టారు, బిసి ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవివిఎస్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుక

**ప్రజాశక్తి -మేడికొండూరు**

మేడికొండూరు సమీపంలోని ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కోట శ్రీనివాసు మాట్లాడుతూ బాబుజి అనే ముద్దు పేరుతో పిలుచుకుని జగజ్జీవన్ రామ్ అతి చిన్న వయసులో నెహ్రూ మంత్రివర్గంలో మంత్రిగా పనిచేసిన ప్రతి విద్యార్థి బాబు జగజీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, మన స్థితిగతులేవైనా ఉన్నత స్థితికి వెళ్లడానికి ప్రతి విద్యార్థి కఅషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో సీతారామయ్య వివిధ శాఖాధిపతులు చంద్రమౌళి ,రెహమాన్, కె ఎస్ఆర్, నాగేశ్వరావు గారు సౌజన్య, కోటేశ్వర రావు, రాము బోధన బోధ నేతర సిబ్బంది పాల్గన్నారు. ఈ కార్యక్రమం పట్ల కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిడికిట తిలక్ బాబు హర్షం వ్యక్తం చేశారు.

డా. బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా



ప్రసంగిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కోట శ్రీనివాస్

ఉచిత మెడికల్ క్యాంపు

**ప్రజాశక్తి- చేబ్రోలు**

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మండలంలోని శేకూరు గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంపు శుక్రవారం నిర్వహించారు. శంకర్ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించాను బిజెఆర్ యూత్ తెలిపారు.ఉచిత క్యాంపు అనంతరం అవసరమైన వారికి పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రిలో ఉచిత శత్రచికిత్స చేయడంతో పాటు ఉచిత బస్సు ప్రయాణం, భోజన సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు.

## ఘనంగా 'ఆక్స్‌ఫర్డ్ స్కూల్' మొదటి వార్షికోత్సవం

**ప్రజాశక్తి - మంగళగిరి**

మంగళగిరిలోని అన్నపూర్ణ థియేటర్ దగ్గర గల ఆక్సుర్డ్ స్కూల్ మొదటి వార్షికోత్సవ గురువారం రాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ. సత్య కుమార్ యాదవ్, ఏపీ ఎం ఎస్ ఐ డి సి ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, బిజెపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మిట్ట.వంశీకఅష్ణ, పద్మశాలి సంఘం కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టిటిడి బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకి దేవి పాల్గన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ ప్రాథమిక విద్య అనేది ప్రతి వ్యక్తికి అత్యంత కీలకమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆక్సుర్డ్ స్కూల్ డైరెక్టర్ కొండ నవనీత్ రెడ్డి




మాట్లాడుతున్న మంత్రి సత్య కుమార్

మాట్లాడుతూ రానున్న రోజుల్లో సీబీఎస్ఈ సిలబస్తో స్కూల్లో అభివఅద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులచే సాంస్కఅతిక కర్యక్రమాలు నిర్వహించారు.



## కార్మికుల సమస్యను పరిష్కరించండి

**ప్రజాశక్తి- తాడేపల్లి**

ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల న్యాయమైన సమస్యను పరిష్కరించాలని కార్మికులు చేస్తున్న రిలే దీక్షలు శుక్రవారం నాటికి 122 రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, ఏమీల నరసింహారావు, ఎన్ దుర్గారావు, యూనియన్ నాయకులు కే స్టీవెన్, కెఆదినారాయణ, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత మంత్రి నారా లోకేష్ ఎన్నికలకు ముందు ఈ ప్రాంతంలో ప్రచారం నిర్వహించినప్పుడు తాము అధికారంలోకి వస్తే సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్య ను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎం.ఆశీర్వాదం, టి.నాగేశ్వరరావు, ఎస్.కె. ఇమాంబి, డి సువర్చలాదేవి, టి.దుర్గాభవాని, డ.మల్లేశ్వరి, ఈ సారమ్మ, ఎం.శివకుమారి తదితరులు పాల్గొన్నారు.



## జెడ్పీ హైస్కూల్‌కు వాటర్ కూలర్, కంప్యూటర్ వితరణ

**ప్రజాశక్తి - గుంటూరు**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజియనల్ ఆఫీస్ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కింద నల్లపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలకు వాటర్-కూలర్, కంప్యూటర్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ప్రసూన బ్యాంకు అధికారులకు కృతజ్ఞతలు పాల్గన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు రీజియనల్ హెడ్ సయ్యద్ జవహార్ మాట్లాడుతూ విద్యార్థులలో పొదుపు అలవాటును పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. బ్యాంకు ఖాతాలు తెరిచిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయా విద్యార్థులకు పాస్‌బుక్‌లు అందచేశారు.కార్యక్రమంలో డిప్యూటీ రీజియనల్ హెడ్ ఎ.రాజేశ్, శ్రీనివాసకుమార్ హారిక బమ్మెనా తదితరులు పాల్గొన్నారు.

## వెంకటసుబ్బయ్య జీవితం ఆదర్శనీయం

**ప్రజాశక్తి - గుంటూరు**

మిత, హిత, స్మిత భాషగా నూరు శాతం సమాజ హితం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన కీర్తిశేషులు సోమేపల్లి జీవితం వర్తమాన భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షురాలు, ప్రముఖ కవి, రచయిత్రి షేక్.ఖాసింబి అన్నారు. ప్రజాలోచన వేదిక ఆధ్వర్యంలో కీర్తిశేషులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య కళ్ళు శంకర నేత్రాలయానికి పార్దీవదేహాన్ని గుంటూరు మెడికల్ కళాశాలకు అందించిన నేపథ్యంలో ఆయన సతీమణి విజయలక్ష్మిని శుక్రవారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. సుభాని, అవయవ, దేహదాన ప్రచారోద్యమ నాయకులు వల్లూరి సదాశివరావు, ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు మేడూరి రాజేంద్రప్రసాద్, చావ శివాజీ పాల్గొన్నారు.

## నూచాలమ్మ దేవాలయంలో మల్లెపూల పూజ

**ప్రజాశక్తి - పెదనందిపాడు**



మండలంలోని అన్నపర్రు శ్రీ నూచాలమ్మ దేవస్థానంలో శుక్రవారం మల్లెపూల పూజ వైభవోపేతంగా జరిగింది. ఈ కార్యక్రమం దేవస్థానం కమిటీ, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొల్లా రత్తయ్య, కల్లూరి నాగేశ్వరరావు, గొడుగునూరి వెంకటరెడ్డి, కొల్లా విశ్వనాథం, కొల్లా సురేష్ పాల్గొన్నారు.

## ఓలా, ఊబర్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఓలా, ఉబర్ క్యాబ్ డ్రైవర్లు తమ సమస్యల పరిష్కారం కోసం 3వ తేదీ నుండి గుంటూరు విజయవాడలో సర్వీసులు నిలిపి చేపట్టిన పోరాటానికి ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్) సంపూర్ణ మద్దతు తెలిపింది. ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు, రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ ఒక ప్రకటన విడుదల చేశారు. ఓలా, ఉబర్ క్యాబ్ డ్రైవర్లను ప్రైవేటు సంస్థలు నిలువు దోపిడీ చేస్తున్నాయని, 30శాతం కమీషన్ల పేరుతో, యాప్ వినియోగానికి ప్రతిరోజు డ్రైవర్లు డబ్బు చెల్లించాలని (ఓలా, ఉబర్ పాస్‌లు) నిబంధన చేర్చడం వంటి చర్యలు వారి జేబులు ఖాళీ చేస్తోందని పేర్కొన్నారు. ఒక బుకింగ్‌కు ఐదుగురు డ్రైవర్లకు ఇవ్వటం, రోజు రీఛార్జ్ చేయించడం, నిరంతరం ఫోన్‌పై ఆధారపడి అదే పనిగా ఉండటంతో డ్రైవర్లు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ఉన్నత చదువులు చదువుకొని ప్రభుత్వాలు ఉపాధి కల్పించకపోయినా, స్వయం ఉపాధితో జీవిస్తున్న వారి శ్రమను యాజమాన్యాలు దోచుకుంటున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ఇటీవల గుంటూరు-విజయవాడ మధ్య టోల్గేట్ రుసుం పెంచడం మరింత భారమైందని పేర్కొన్నారు. రవాణా రంగంలో పనిచేస్తున్న క్యాబ్, ఇతర ఆన్లైన్ సర్వీసుల కోసం ప్రభుత్వమే ఒక యాప్ తెచ్చి డ్రైవర్లను ప్రైవేటు సంస్థల కమీషన్స్ నుండి రక్షించాలని ఎఐఆర్‌టి డబ్ల్యూఎఫ్ చేస్తున్న పోరాట ఫలితంగా ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వం యాప్‌ను తీసుకురావడానికి ఆమోదం తెలపడం మంచి పరిణామమని, దీని అమలుకు సత్వర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ బడుల్లో అడ్మిషన్లు పెంచండి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, అందుకు గడప గడపకూ వెళ్లాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. 'ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పిద్దాం' పోస్టర్‌ను స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో యుటిఎఫ్ నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాలకుల విధానాల వల్ల ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని, జాతీయ విద్యా విధానం 2020, సాల్ట్ పథకం లాంటి ప్రపంచ బ్యాంకు సంస్కరణల వల్ల గత ఐదేళ్లలో 10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి బయటికి వెళ్లారని తెలిపారు. 49 శాతం విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో, 51 శాతం విద్యార్థులు ప్రైవేటు బడుల్లో పెరగటం విద్యారంగానికి ప్రమాద ఘంటికలన్నారు. ఉచితంగా విద్యను అందిస్తున్న ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పించటం కోసం ప్రతి గ్రామంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల వద్దకు వెళ్లి పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలను వివరించాలని చెప్పారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్‌కుమార్ మాట్లాడుతూ పిల్లలందరికీ నాణ్యమైన విద్య, ఆయా తరగతిలో సామర్థ్య ఆధారిత బోధన ఇస్తామని భరోసాని, నమ్మకాన్ని తల్లిదండ్రులకు కలిగించాలని కోరారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల విభాగం చైర్మన్ ఎం.హనుమంత రావు మాట్లాడుతూ ప్రతి యుటిఎఫ్ కార్యకర్త విద్యార్థుల నమోదు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్, జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, జిల్లా సహాధ్యక్షులు వై.నాగమణి, జిల్లా కార్యదర్శులు సిహెచ్. ఆదినారాయణ, ఎం.గోవిందు, ఎమ్‌డి. షకీలాబేగం, బి.ప్రసాద్, ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.కోటిరెడ్డి, కె.ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.



## కృష్ణవేణి కాలేజీలో '23' చిత్ర బృందం సందడి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేట పట్టణం చిలకలూరిపేటలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో '23' చిత్ర బృందం సందడి చేసింది. చిత్రం మొదటి ప్రీ రిలీజ్ వేడుక కోసం కాలేజీకి శుక్రవారం వచ్చిన బృందానికి కళాశాల యాజమాన్యం ఘన స్వాగతం పలికింది. కథా నాయకుడు, మాజీ ఎంపీ రాయపాటి సాంబశివరావు మనవడు అయిన రాయపాటి తేజ, డైరెక్టర్ ఆర్.రాజ్, విద్యార్థుల సమక్షంలో ఆడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ తేజ మాట్లాడుతూ గతంలో చిలకలూరిపేటలో బస్సు దగ్ధమైన ఘటన ఆధారంగా ఈ సినిమాను రూపొందించామని, చిత్రాన్ని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ డి.యోగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ ఎంఆర్‌కె.సతీష్-బాబు, రమేష్ హాస్పిటల్ డిప్యూటి మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.మమత, ఐ డ్రీమ్ యాంకర్ ఎన్.దీప్తి పాల్గొన్నారు.



## పదో తరగతి ముల్యాంకనాన్ని పరిశీలించిన పల్నాడు కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేట పట్టణంలోని కాసు రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న పదో తరగతి పరీక్షల మూల్యాంకనాన్ని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు శుక్రవారం పరిశీలించారు. పరీక్ష పత్రాలను భద్రపరిచిన గదిని, ఫస్ట్ ఎయిడ్ ఏర్పాట్లను పరిశీలించారు. సిబ్బందికి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని డిఇఒ ఎల్.చంద్రకళకు సూచించారు.

## దుగ్గిరాల మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా ఝాన్సీ



ప్రజాశక్తి దుగ్గిరాల : స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా దుగ్గిరాలకు చెందిన ఉన్నం ఝాన్సీ నియమితులయ్యారు. ఎస్సీ సామాజిక తరగతికి చెందిన ఈమె గతంలో ఎంపిపిగానూ పని చేశారు. గత స్థానిక ఎన్నికల్లో జెడ్‌పిటిసిగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయారు. తనకు పదవి రావడానికి ప్రధాన కారణమైన మంత్రి నారా లోకేష్‌కు, ఇతర నాయకులకు ఝాన్సీ కృతజ్ఞతలు తెలిపారు.



మాట్లాడుతున్న నేతాజి

## స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా సిపిఎం ప్రచారం

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

ప్రజలపై అదనపు భారాలుగా ఉన్న స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ అన్నారు. ఈ మేరకు కుంచనపల్లిలో శుక్రవారం చేపట్టిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లను పగలకొట్టాలని పిలుపునిచ్చిన మంత్రి లోకేష్ నేడు అదే స్మార్ట్ మీటర్ల ద్వారా సామాన్య ప్రజానీకంపై అదనపు చార్జీలు వేసి, భారాలు వేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో వ్యాపార సంస్థల వినియోగదారులు, సామాన్య, మధ్యతరగతి, రైతులు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. కార్పొరేట్ కంపెనీలతో ఒప్పందాలలో భాగంగా విద్యుత్ చట్ట సంస్కరణలను తెచ్చి, స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజల నెత్తిన ట్రూ అప్ ఛార్జీలు వేయటాన్ని సిపిఎం వ్యతిరేకిస్తుందని చెప్పారు. విద్యుత్తు వినియోగ సమయాన్నిబట్టి చార్జీలు వసూలు చేస్తారని, దీన్ని ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పి.కృష్ణ, నాయకులు ఎ.రంగారావు, ఎస్.రవికిషోర్, బి.మోహనరావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్‌గా డాక్టర్ సురేష్ కుమార్



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేట పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్‌గా నేత్ర వైద్య నిపుణులైన డాక్టర్ ఎన్.సురేష్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇన్‌ఛార్జిగా వ్యవహరించిన డాక్టర్ బివి రంగారావు గుంటూరు జిల్లా డీసీహెచ్‌ఎస్‌గా బదిలీ అయ్యారు.

## చలపతి ఫార్మసీ కళాశాలలో దంత వైద్యశిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ ఐశ్వర్య

ప్రజాశక్తి-గుంటూరు : లాం లోని చలపతి ఫార్మసీ కళాశాలలో రెండ్రోజులపాటు విద్యార్థులు, అధ్యాపకులకు దంత వైద్య శిబిరం నిర్వహించారు. గుంటూరు ఐశ్వర్య డెంటల్ క్లినిక్, ఇంప్లాంట్ సెంటర్ డాక్టర్ పి.ఐశ్వర్య ఆధ్వర్యంలో పరీక్షలు చేశారు. దంత ఆరోగ్యంపై, ఉచిత దంత పరీక్షలు, చికిత్స, సలహాలు, పరిశుభ్రత ప్రాముఖ్యత, విద్యార్థుల సామాజిక బాధ్యతపై డాక్టర్ ఐశ్వర్య అవగాహన కల్పించారు. దంత సంరక్షణే కాకుండా, పరిసరాల పరిశుభ్రత కూడా ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని వివరించారు. శిబిరంలో 250 మంది విద్యార్థులు ఉచిత దంత పరీక్షలు చేయించుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు తెలిపారు.

# అరుదైన ప్రజాప్రతినిధి కెఎస్ లక్ష్మణరావు



లక్ష్మణరావును సత్కరిస్తున్న అవగాహన సంస్థ సభ్యులు

ప్రజాశక్తి-గుంటూరు

ఈనాటి ప్రజాప్రతినిధులకు భిన్నంగా అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడి అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందిన కెఎస్ లక్ష్మణరావు అరుదైన ప్రజాప్రతినిధిగా నిలిచిపోతారని వివిధ రంగాల ప్రముఖులు అన్నారు. అవగాహన ఆధ్వర్యంలో అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పదవీ విరమణ చేసిన సందర్భంగా అభినందన సభ నిర్వహించారు. రాజ్యాంగ చర్చావేదిక కన్వీనర్ అవధానుల హరి మాట్లాడుతూ రాజ్యాంగ లక్ష్యాలకు కట్టుబడి నిజాయితీతో, నిబద్ధతతో 14 ఏళ్లపాటు ఎమ్మెల్సీగా కెఎస్ లక్ష్మణరావు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. సాహితీవేత్త డాక్టర్ సిహెచ్.సుశీల మాట్లాడుతూ నిరంతరం ప్రజలతో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారం కోసం మండలిలో, బయటా చిత్తశుద్ధితో లక్ష్మణరావు కృషి చేశారన్నారు. ప్రోగ్రెసివ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.హనుమంతరెడ్డి మాట్లాడుతూ అవినీతి, కుల మతాలకు అతీతంగా నిష్పక్షపాతంగా అలుపెరుగని కృషి చేశారని, గెలిచినా, ఓడినా ప్రజల మనిషిగానే ఉంటారని అన్నారు. అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ మేధావిగా, విశ్లేషకులుగా, అధ్యాపకులుగా, రచయితగా, ఉద్యమకారుడిగా లక్ష్మణరావు సమాజం కోసం అవిరళ కృషి చేశారన్నారు. సన్మాన గ్రహీత కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఓడినా, గెలిచినా ఎప్పుడూ ప్రజలతోనే ఉంటానన్నారు. ఇన్నాళ్లు ప్రజాప్రతినిధిగా తనకిచ్చిన బాధ్యతను, గౌరవాన్ని నిలబెట్టుకున్నానని, రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై మరింత ఉత్సాహంగా పనిచేస్తానని అన్నారు. ప్రలోభాలకు లొంగకుండా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, వివిధ వర్గాల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేశానని చెప్పారు. మార్క్సిస్టు భావజాలంతో ప్రభావితమైన తాను పీడిత, తాడిత ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ వేణుగోపాలరావు, రైతు నాయకులు జొన్నలగడ్డ రామారావు, రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మి, విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య, ఆడిటర్ శ్రీహరి, ఎస్.కృష్ణారావు, తాండవకృష్ణ పాల్గొన్నారు.

## ఎపిఎన్‌జిఒ జిల్లా కార్యదర్శిగా శ్యామ్‌సుందర్ శ్రీనివాస్

ప్రజాశక్తి-గుంటూరు

ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా కార్యదర్శిగా శ్యామ్‌సుందర్ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. శుక్రవారం ఎపిఎన్‌జిఒ హోంలో జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించి అసోసియేషన్ కార్యవర్గంలో ఖాళీగా ఉన్న పదవులుకు నాయకుల్ని ఎన్నుకున్నారు. ఆర్గనైజింగ్ సెక్రెటరీ సుకుమార్, మహిళా ఉపాధ్యక్షులుగా శ్రీవాణి, మహిళా సంయుక్త కార్యదర్శిగా విజయలక్ష్మి, జిల్లా సంయుక్త కార్యదర్శిగా సయ్యద్‌జానీబాష, క్రిష్టకిషోర్, విజయ్‌బాబును కో-ఆప్షన్ ద్వారా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ జగదీష్, రాష్ట్ర కార్యదర్శి రాంప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు రావాల్సిన రూ.25 వేల కోట్ల బకాయిల్లో రూ.7.2వేల కోట్లు విడుదల చేసిందని, తర్వలో ఉద్యోగులు ఎదురు చూస్తున్న డిఎ మంజూరు, పిఆర్‌సి కమిటీ ఏర్పాటవుతుందని అన్నారు. జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్‌ఎంలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర సంఘం దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరిస్తామని చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగుల్‌షరీఫ్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల ఉద్యోగుల సీనియార్టి జాబితాలు త్వరగా తయారు చేయించి, వారికి ప్రమోషన్లు వచ్చేలా ఉన్నతాధికారులతో మాట్లాడతామన్నారు. నర్సరావుపేట, మాచర్ల, చిలకలూరిపేట, మంగళగిరి పట్టణాల్లో ఎన్‌జిఒ భవనాలు నిర్మాణానికి కృషి చేస్తామని చెప్పారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, పి.వి.నాగేశ్వరరావు, ధనుంజయ నాయక్, ట్రెజరర్ శ్రీధర్‌రెడ్డి, నగర అధ్యక్ష, కార్యదర్శులు సూరి, కళ్యాణ్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం కో-ఆప్షన్ ద్వారా ఎన్నికైన నూతన సభ్యులను సన్మానించారు.